శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౫. { ధాతృనామ సంవత్సరము. జ్యేష్ఠాషాఢమాసములు. } సంచిక ౨.

ఆధునికవంగవాఙ్మయము.

ఆధునికవంగవాఙ్మయమును గూర్చి డాక్టరు కాళిదాస నాగమహాశయు లిట్లు వ్రాయుచున్నారు.

"రవీంద్రనాథుఁడు తన నిరాత్మకళావైనమ్యముచేత వాఙ్మయమున కున్నతస్థానమును గల్పించి 1913 వ సంవత్సరమున నోబెలు బహుమతిని బొందెను. నాఁటి నుండియు సంతతచలనము బలవత్తరముగ నుండిన ప్రాచీనాంగ్లేయ సారస్వతానుబంధము సడలినయది. స్వభావ వర్ణనములకు ప్రాధాన్యము, కల్పనాంశముల కప్రాధాన్యమును ఘటిల్లినది. వానితో పాటు యుద్ధానంతరశైథిల్యము, శృంగారభావుకత్వము, యూరోపుఖండాంతర్గత సారస్వతవిప్లవమును వచ్చినవి. నూతనపథాన్వేషణ పరిశోధనములతో స్వతంత్రత కొఱకు విశేష పరిశ్రమ మొనర్చుటయును, నీతిశాస్త్రనియమోల్లంఘనము, రమణీయాకృతిపాదకౌచిత్యధిక్కారమును గన్పడుచున్నవి. నీతిరహితము లగు నీవితండపద్ధతులు తాత్కాలికములై సజీవ నవ్యకవితాసృష్టికి మార్గదర్శకములు గావచ్చును. మేధాసంపన్ను లగు వంగనరనారీమణుల స్వయంకృషి పరిశోధనములచే సాంఘిక, తాత్త్విక, చారిత్రిక, వైజ్ఞానిక సంబంధ మగు స్థిరవాఙ్మయ మభివృద్ధిని గాంచి, భావి వాఙ్మయవికసనమునకుఁ దోడ్పడు నని విశ్వసించుచున్నాము."

పై విషాదసూచకము లగు కాళిదాసనాగుమహాశయునివాక్యము లిటీవల మహారాష్ట్రవాఙ్మయమును గూర్చి ప్రొఫెసరుభాగవత్ గారు బొం

బాయిపట్టణమున నిచ్చిన యుపన్యాసమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవి. (P. E. N. పత్త్రిక 7-3-1935).

కర్ణాటకేరళవాఙ్మయముల యాధునికదశను గూర్చి పరిషత్పత్త్రిక (సంపు. 24 పు. 118-119) యందు ప్రకటించితిమి. నేటిహైందవవాఙ్మయముల స్థితియంతయు నొకరీతిగనే యున్నదనుటకుఁ బైవాక్యములే నిదర్శనములు. ఆంధ్రయువకు లీపండితాభిప్రాయములను దిలకించి యాంధ్రభాష నుద్ధరింపవలయును. అన్నివిషయముల వంగదేశమునే యాదర్శముగఁ గైకొను నేఁటి యాంధ్రకవిబృంద మందలిగుణమును మాత్రమే గ్రహించి దోషములఁ ద్యజించుచుగాక.

పొగడదండ.

శ్రీనాథుని దని చెప్పఁబడు నొకపద్యములో "కవిరాజుకంఠంబు కౌఁగిలించెనుగదా పురవీధి నెదురెండపొగడదండ" యని కలదు. శ్రీ బండారు తమ్మయ్యగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక 24 సంపుటము ౪ వ సంచికలో (౧౩౭ పుట) "శ్రీనాథకవిప్రయోగము" లనువ్యాసములో, నధోజ్ఞాపికలో-"ఈసందర్భములో మఱియొకసంగతి ప్రశంసించుట యప్రస్తుతము కాదు. ఈపద్యములో మొదటిపాదము నుత్తరార్థములో "ఎదురెండ పొగడదండ" అని కాని "ఎదురెండఁ బొగడదండ" యని కాని పాఠ మెట్లున్నను నందలిభావ మేమీ బాగుగ గోచరించుటలేదు. పద్యమందలివిషయము, ఒడ్డెరాజులు పన్నియఁబాలని శ్రీనాథు నవమానించి బాధపెట్టినవిధము. రెండు, మూఁడు, నాలుగు పాదములలోని "నల్లగుండు, వెకరుగోడియ, నిగళయుగము" అనుశబ్దము లవమతి విధానమును బ్రకటించుచుండఁగా గౌరవస్ఫోరక మగు "పొగడదండ" మొదటిపాదమునఁ బ్రసక్తి సంగతముగా లేదు. శ్రీనాథుని పాఠము "ఎదురెండఁ బోరకదండ" అని వ్రాయుదు ననియు, పోరక యనఁగా గడ్డిపరక యనియుఁ దత్పరిషత్సభాధ్యక్షులు శ్రీవసురాయకవిశేఖరులు నాతో ముచ్చటించిరి. అది యుచితమనియే నాతలంపు. విజ్ఞు లాలోచింతురుగాక" అని లిఖించిరి.

ఆలోచింపవలసినవిషయమే. అందఱును బొగడదండ యనియే
చదివెదరు. పొగడదండయని యెవ్వరును వాడుట లేదు. (నాయెఱుకలో)
ఆలయములకుఁ గొనిపోవునపుడు మేకలకు మెడలో వేపాకుతోరణము
లు కట్టెదరు. పూలు చుట్టెదరు. గుండములంబడువారు(వీరతఁజూపుటకై
రక్తమాల్యాంబరములం దాల్చు వారని పెద్దలవలన వినికి.

తిమ్మకవి శైవధర్మములు పద్యకావ్యములో—

గీ. బురదగుంటలోఁ ద్రొబ్బియుఁ బొగడదండ
చుట్టి రాయెత్తి యుల్లడవెట్టి మఱియు
నెంత బాధించినను ధన మీయఁ డయ్యె-

అని వాడినాఁడు. మూలములో:-

శ్లో. శృంఖలా శతసంయుక్తః కాష్ఠపాషాణపీడితః
బహుధా భజ్యమానోపి తదా నోదత్తవాన్ ధనమ్.

అనికలదు. మూలములో లేని పొగడదండను శ్రీనాథునిదను పద
మును బట్టి చేర్చియుండును. పొగడదండ గౌరవస్ఫోరక మనుసందే
మున్నచోఁ 'బూలదండ' యనుకొనుట మంచిది. ఏవో నిర్గంధకుసు
ము లని సంతసింపవచ్చును. పూలదండలు వధ్యచిహ్నము లలోనివి.
రక గడ్డిపరక యనుకొనుటకంటెఁ జీపురుపరకయనుకొనిన మఱి
యగౌరవస్ఫోరకముగా నుండును, గాని, యెవ్వరును బొరకను, బొ
దండను వధ్యచిహ్నముగఁ గాని యవమతివిధానముగాఁ గాని వా
చున్నారా యని వెదకవలయును. పూలదండ వధ్యచిహ్న మని-
జ్ఞానశాకుంతలములో షష్ఠాంకమున-

"జాణుఅ ఫుల్లన్తి మేహత్థా ఇమస్స వహస్స సుమణాపిణద్ధ
తెనుఁగు-జానుకా! తల నరకకముందు పూలదండలు వేయవలెను గ
యూపవచ్చెకానికి, నాచేతు లాతనికోసము గులగులలాడుచున్నవిర
అని వసురాయకవిగారి తేటతెనిఁగింపు.

'Januka, my hands are itching to fasten t
garland of flowers for the execution of the m

రామచంద్రకాళేగారి యాంగ్లము. పువ్వులదండయే, పొవడద
పొగడదండల క్రింద నానోట నానోట మాఱినదేమో.

ఎవరెండయ నెడు పొగడదండ కంఠమును గాఁగిలించిన దని భా
వ్యకొన్నను నవమతివిషయములోఁ గంఠమునఁ బూలదండలు వేయుట
వాడుకయైనట్లు స్ఫురించుచున్నది. పూర్వము వధించుటకే పూలదండ
లు వేయునాచార ముండఁగా నవమానించుట కుండుట వింత కాఁగూడ
దు. వధించుట యనఁ జంపుటయే. "వధ్యాః శిరశ్ఛేద్యాః"- ముసల్యాః,
విష్యాః, మొదలగునవి వధించుట యనఁ జంపుట యనియే యర్థముఁ
జెప్పుచున్నవి. ఉంగరము దొంగిలించినాఁ డచుకొనుఁడు. దొంగకు ఉరి
శిక్ష,కొఱత మెక్కడనయిన న్యాయమా: ఈపూర్వన్యాయమునుగూర్చి
యాలోచింపఁదగినదియే.

శ్రీనాథునికి ధనమీయని కారణముననే యవమతికై పొగడదండ
చుట్టిరి. తిమ్మకవియును ఋణవిమోచనవిషయముననే శేషధర్మములో నివా
నికిఁ బొగడదండ చుట్టినాఁడు. కాళిదాసాదులు చంపుటకే చుట్టించినారు.

ఏయొడ్డెరాజులైనను శ్రీనాథునంతటికవి నేఁడునూఱుటంకములు
చెల్లింపలే దని చెల్లింపలేకపోయినాఁడని యంతటియవమానము చేసి రని
న నెడ్డితనముగనే తోఁచుచున్నది. రూపాయకు మూఁడుటంకములు.
అనఁగా టంకము రు. 0-5-4. ఈస్వల్పధనమున కంతటిశిక్ష యుచితమా.
ఉంగరపుదొంగకు తలఁ ఱుకింపా! న్యాయమాలోచింపుఁడు.

విజ్ఞులండఱును బొగడదండకో పొరకదండకో విమర్శింపుఁడు, నేను
మొదట నీశ్రీనాథుని కృషీవలత్వమునకై విచారించెదను. ఇది భారవి,
కాళిదాసుల కథలవలెనే కల్పితము- కృష్ణాతీరపు బొడ్డుపల్లె కథకతు
యగు నొడ్డెరాజు లెవ్వరో శ్రీనాథునికాలమునాఁటి రా జెవ్వఁడో చరిత్ర
ము చెప్పునంతకుఁ జారిత్రికులఁ దొందరపెట్టుచున్నాఁడను. ఆచరిత్రము
తెలిసినచో గొడ్డేలి, గొడ్డేటిపదములయర్థము విచారింతము. ఉండవల
నచో గొడ్డేఅనియే యుండవలయును. "చెలియలికి నాకు గొడ్డేఱి
లకపుట్టె"- క్రీడా. ఈకట్టుకథ లోకములో లేకున్నను- నేను గాదని వా
దించినను భాషకుఁగాని లోకమునకుఁగాని నష్ట ముండదు. కవికి జారత్వ
దోషము నారోపించిన లోకము కృషీవలుం జేసిన దనిన వింత లేదు.

విజ్ఞులు పైవిషయములన్నియు విమర్శించునపుడు బిలబిలాక్షు ల
పదమున కర్థమేమో కూడ నాలోచింతురుగాక. క్రొ. సూ.

గ్రంథస్వీకారము.

1. స్పృశ్యాస్పృశ్యవివేకము:—ఏలూరు పవరుపేట నివాసు
లు బ్రహ్మశ్రీ కలపర్తి వేంకటకృష్ణశర్మ పాకయాజిగారు రచించినది. సుమా
రు 110 పుటల వచన గ్రంథము. ఉపన్యాసరూపము. ఇందు అస్పృశ్యత,
స్పృశ్యతలును వానిభేదములును మంచిచెడ్డలును జూపఁబడినవి. పంచ
భూతములయందును మంచిచెడ్డలు గల వని- మన మూహింపను గాని
నిక్కముగా మంచిచెడ్డ లందుగల వని యెంచి విడఁదీయవచ్చును. నీరు-
మంచిది, చెడ్డది, పవిత్రమైనది; నిప్పు-మంచిది, చెడ్డది, పవిత్రమైనది;
భూమి-మంచిది, చెడ్డది, పవిత్రమైనది; గాలి-మంచిది, చెడ్డది, పవిత్ర
మైనది- ఇట్లు భేదములను గ్రహింపవచ్చును. అట్లే పదార్థములలో,
తినుబండములలో, వాడుకొను వస్తువులలో మంచిచెడ్డ లున్నవి. స్పృశి
ంపఁదగినవి యున్నవి. తగనివియున్నవి. స్పృశించిన లాభించునవి గలవు
నష్టమువచ్చునవియుఁ గలవు. ఈరీతిగా మంచిచెడ్డలు లాభాలాభముల
విచారించి యుపన్యాసముం గావించిరి. వ్యతిరేకవాదులైనను వాదబ
ముననైననుఁ దోఁచనియుక్తులు నేర్చుటకైనను దీనిని బూర్ణముగ విమ
ర్శదృష్టితోఁ జదువఁదగినది. సాధారణులు తెలిసికొనఁదగు విషయమ
లింద నేకములుగలవు. వెల రు. 0-8-0 గ్రంథకర్తగారియొద్ద దొరకును.

2. మాఘమాహాత్మ్యము:—గ్రంథకర్త కీ. శే. అబ్బరాజు శేష
చలశర్మగారు. ఆఱాశ్వాసములు. రెండువేలకు మించినపద్యములు
బహువిధోపాఖ్యానములతో, మాహాత్మ్యములతో నీగ్రంథము రచియి
పఁబడినది. పద్మపురాణములోనుండి యీమాఘమాసమాహాత్మ్యము గ
గ్రహింపఁబడినది.

కవిత్వము మృదువైనది. పురాణోచితమగు భాషలో నున్న ద
వచ్చును. సులభసంస్కృతాంధ్రపదములతోఁ గూడినది, గాని, యప
యోగములు, వ్యాకరణదోషములు, ఛందోభంగములు నందందుఁగల

మొదటఁ గొంత కవిగారిజీవితము వ్రాయఁబడినది. కృతజ్ఞ
పూర్వకవిజ్ఞప్తి, పండితాభిప్రాయము మున్నగునవి చేర్పఁబడినవి.

పారసా ట్లచ్చటచ్చటఁ గలవు. కొన్నిపద్యములు కవిత్వరీతికై, గ్రంథ
విషయమునకై చూపఁబడును.

సీ. కంచుపాత్రమున భుజించువానికి నాయు
వును గీర్తి బలమును బుద్ధి చాల
నధికమై కనుపట్టు, నాలుమగఁడు నొక
పాత్రయందు భుజింపవలయు నన్న
పది నూటయేఁబది యగు పలములయెత్తు
కంచుగిన్నియకు జేయింపవలయు
నటులుగాకుండిన నాదంపతులు భుజిం
చుట వేరువేరుగాఁ జూడవలయు
నుపనయనము కాకయుండిన మగవాని
పెండ్లి కాని యాఁడుపిల్లదాని
ప్రౌఢలైన యాఁడువారలపొత్తున
భోజనమును జేయఁ బొసఁగ దెపుడు. 3. 97

సీ. హరిభక్తిలేని బ్రాహ్మణుఁడు దక్షిణలేని
శ్రాద్ధ మాచారము జరుగనట్టి
వంశము, ద్విజకర్మ వదలిన రాచఱి
కము వంచన గల ధర్మమును గోప
మునఁ దపంబును గ్రంథముల పరిశీలన
లేని తెలివి భక్తిహీనమైన
భార్య సీతము లేని బ్రహ్మచర్యవ్రత
మగ్నిమండక వ్రేల్చినట్టి హోమ
మొంటరిగఁ జేయు భోజన మొగరి నమన
రించి జీవించువానికి నిచ్చినట్టి
కవ్యవిధమున నెవఁడు మాఘమున శీత
జలములను దోఁగకున్న నాశనము నొందు. 5. 177

వెల సాదాప్రతి- రు. 2. క్యాలికో రు. 3. రేపల్లె హైస్కూలులో
నాంధ్రోపాధ్యాయులును గవిగారితనయులునునగు బ్ర॥ అబ్బరాజు హను
మంతరాయశర్మగారియొద్ద దొరకును.

3. శ్రీ చౌడేశ్వరీ మాహాత్మ్యము:— మైసూరురాజ్యమునందలి కోలారుజిల్లాకుఁ జేరిన గౌనిపల్లె గ్రామవాస్తవ్యులు శ్రీయుత గుమ్మరాజు రామకవిగారిచే రచియింపఁబడిన యైదాశ్వాసముల పద్యకావ్యము. ఆంధ్రభాష నియమవంతమై నిలుకడగలది గావున నేదేశమున నున్నను నిక్కమైనభాషాభిమానముగలవారేని సర్వజనులకును దెలియు హృదయంగమమగుశైలిని నిర్దుష్టముగఁ గవిత్వము చెప్పఁగలరు. బహుభాషావేత్తలయ్యును బరభాషలను గౌరవించి పల్లెత్తును దూలనాడక స్వభాషను గాసరకూసరచేయు నాంధ్రులుగల యిక్కాలమున శ్రీవావిలికొలను సుబ్బరావుపంతులుగారు వ్రాసినట్లు సలక్షణభాషాగ్రంథములకు దుర్భిక్షము పట్టినది. శ్రీనాగపూఁడి కుప్పుస్వామయ్యగారు చెప్పినట్లుగాఁ గన్నడభాష ప్రబలముగా నున్న మైసూరురాష్ట్రమున నివసించుచున్న ను గవిగారు మాతృభాషయం దింతటి యనుపమానాదరమును నెఱపి యిట్టి మృదుపదసందర్భవిరాజమానం బగుకావ్యంబును రచించుట... వినుతిపాత్రము. కన్నడులకుఁ దెనుఁగుపై నింతవఱకు నరవలవలె దురభిప్రాయ ముదయించుటలేదు. ఉదయించుటకు వలను లేనంతటిసాజాత్యము రెండుభాషలకును గలదు. నియమసహితమై వ్యాపించుచున్నయీయాంధ్రభాషపై సదభిమానము గల మన రామకవిగారీగ్రంథమును రచించి రనిన వినుతిసేయఁదగునుగాని వింతపడనక్కఱలేదు.

ఈగ్రంథమునకుఁ బ్రస్తావన శ్రీమాన్ రాళ్లపల్లె అనంతకృష్ణశర్మగారు లిఖించిరి. వడ్డాది సుబ్బారాయకవిగారు, వావిలికొలను సుబ్బారావుపంతులుగారు, నాగపూఁడి కుప్పుస్వామయ్యగారు, జనమంచి శేషాద్రిశర్మగారు మున్నగు పండితులు తమసదభిప్రాయముల నొసఁగి యున్నారు. మచ్చునకుఁ గొన్నిపద్యములు—

మ. మనవు ల్సెక్కఁగ వచ్చు దేవతలపై మానీంద్రబృందంబుపైఁ
దన కిర్వంకలఁ గొల్చు నయ్యుభనివత్కాంతాళిపై భారతీ
స్తనగుచ్ఛంబులపైఁ జతుర్విధకటాక్షశ్రీల సారించి కొ
ల్వునఁ బొందామరగద్దెపై నెసఁగు వేల్పుంబెద్దఁ బ్రార్థించెదన్. పు. ౨.

చ. ఇతరు లెఱుఁగరానిపనియేని పరు ల్వినరాకుగా కిటన్
బలికి నిజార్ధదేహ మగు భార్య యెఱింగిన హానిగల్గునే
సతి కెఱిఁగింపకుండినఁ గుశంకల కాస్పదమయ్యెడుం గదా
హితమతితో వచింపు మది యెట్టిదొ దాఁపఁగనేల యియ్యెడన్. పు.75

ఉ. ఆయమరాధినాయకుఁడు నాదిమశక్తిని గాంచి యిట్లనన్
మాయలకెల్లఁ బుట్టిలు మహాసురాన్వయ మంచెఱుంగవే
మాయె కటంగ సంబళమ మాయలు మా కొకలెక్కలోనివే
మాయలమాత్రికైన నిను మాయము సేయక మానమానినీ. పు. 140

ఇందలి విషయము సంకేతిబ్రాహ్మణుల కులదేవతయగు శ్రీచాముండేశ్వరి మాహాత్మ్యము. చాముండేశ్వరియును జౌడేశ్వరియును నొక్కటే. కథ లోకమున కపరిచితము గావున, ముందు, కొంతసంగ్రహముగఁ గథ చెప్పవలసినది. ఆశ్వాసములు, పుటల పైభాగమునఁ దెల్పినఁ జదువరులకుఁ గొంతసాయపడి యుండును పద్యసంఖ్యయు నుండుట యవసరమే.

ఈపుస్తకములోని 1-2 ఆశ్వాసములు 1938 సం॥రము ఇంటరు మీడియేటు పరీక్షకు మద్రాసువిశ్వవిద్యాలయమువారు నిపుణతె మెఱమ నిర్ణయించిరి. వెల రు 1. కవిగారియొద్దనే దొరకును.

4. శ్రీభర్గశతకము:—ఇది కూచిమంచి తిమ్మకవిసార్వభౌమ విరచితము. వృత్తశతకము. ప్రకాశకులు తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురము తాలూకాలోని గెద్దనాపల్లి (B. O.).లో సముద్రితాంధ్రగీర్వాణగ్రంథమాలకు సంపాదకులగు కూచిమంచి శ్రీరామమూర్తిగారు. వెల 0-4-0.

శైలికి-

మ. మిము నొక్కప్పుడుఁ గొల్వనేరక వృథామిథ్యాప్రచారంబులం
గములై వాఁగులయందు నెల్ల మునుఁగంగాఁ బుణ్యము ల్సేరునే
తమి నశ్రాంతము నీటఁ గ్రుంకులిడి యే ధర్మంబు లార్జించె నా
కమఠగ్రాహఝులీకుళీరములు భర్గా పార్వతీవల్లభా. 56

భాసుఁడు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్. కాకినాడ.

---

14. రాజశేఖరుని కవివిమర్శ మను గ్రంథమున—

‘కారణం తు కవిత్వస్య న సంపన్నకులీనతా
ధావకోపి హి యద్భాసః కవీనా మగ్రిమో భవత్।
ఆదౌ భాసేన రచితా నాటికా ప్రియదర్శికా।

... ...

తస్య రత్నావళీ నూనం రత్నమాలేవ రాజతే
దశరూపకకామిన్యా వక్షస్యత్యంత శోభనా॥
నాగానందం సమాలోక్య యస్య శ్రీహర్షవిక్రమః
అమందానందభరితః స్వసభ్య మకరోత్కవిం
ఉదాత్తరాఘవం నూనం ఉదాత్తరసగుంఫితమ్
యద్వీక్ష్య భవభూత్యాద్యాః ప్రణిన్యు ర్నాటకాని వై
శోకపర్యవసన్నస్య నవాంక కిరణావళీ
మాకందస్యేవ కస్యాత్ర ప్రదదాతి ననిర్వృతిం
భాసనాటకచక్రేపి ఛేకైః క్షిప్తే పరీక్షితుమ్
స్వప్నవాసవదత్తస్య దాహకోభూ న్నపావకః’...

అనుశ్లోకములు గల వనియు నందువలన భాసుఁడు ప్రథమమున ధావకుఁ డనియు హర్షునియాస్థానకవియై రత్నావళీనాగానందప్రియదర్శికోదాత్తరాఘవముల రచించె ననియు, నాతనికిరణావళీనాటకము శోకపర్యవసాయి యనియు, భాసనాటకచక్రమున స్వప్ననాటక మొక్కటియే యగ్నిచే దహింపఁబడలే దనియు, హర్షునియాస్థానకవి యగు భాసుఁడు కాళిదాసునకు బూర్వుఁ డెట్లగు ననియు గొందఱు విమర్శించి యున్నారు. రాజశేఖరుఁడు కావ్యమీమాంసను రచించె ననియే కాని కవివిమర్శమును రచించె నని మన కేగ్రంథమువలననుఁ దెలియుట లేదు. అట్టిగ్రంథ మున్నటులు గల్పింపఁబడిన దని పలువురు పండితుల

యభిప్రాయమై యున్నది.[1] బరోడాలో ముద్రింపఁబడిన కావ్యమీమాంసాపీఠికయు, వాణీవిలాసముద్రాలయమున ముద్రింపఁబడిన ప్రియదర్శికానాటకపీఠికయుఁ జూడుఁడు. రత్నావళ్యాదినాటకత్రయము హర్షవర్ధనకృతము లని ప్రాచ్యపాశ్చాత్యుల యభిప్రాయము. రత్నావళీప్రియదర్శికలు కాళిదాసునిమాళవికాగ్నిమిత్రముపై నాధారపడియున్నవి. భాసుఁడు హర్షవర్ధనుని యాస్థానకవి యనుట కెట్టియాధారమును లేదు. భాసునిస్తుతించిన బాణుఁడు నట్లు దెలిపియుండలేదు. భాసధావకవాదమునకుఁ గావ్యప్రకాశికయే మూలకారణము. మమ్మటుని వ్యాఖ్యాతలు నాగోజీభట్టు, విద్యానాథ, మహేశ్వరజయరామ ప్రభృతులు 'శ్రీహర్షాదేర్ధావకాదీనామివ ధనమ్మ'నియే గ్రహించిరి. కాని పెక్కు కావ్యప్రకాశికాప్రతుల 'బాణాదీనా మివ,' 'భాసకాదీనా మివ' 'మయూరాదీనా మివ' అనుపాఠాంతరములు గలవు.

ఇట్టియాధారములవలన భాసధావకుల కైక్యతనిర్ణయించుట హాస్యాస్పదము. మఱియు 'శ్రీహర్షాదే ర్ధావకాదీనా మివ ధనమ్మ'ని కావ్యప్రయోజనమును మమ్మటుఁడు నిర్వచించి యున్నాఁడు. వ్యాఖ్యాతల నటుంచినచో దీనివలన ధావకాదులు గ్రంథముల రచించి హర్షునకంటఁ గట్టి రనుట యెట్లు పొసఁగును. ఉద్గ్రంథముల రచించి కవిపోషకుఁ డగు హర్షవర్ధనునివలనఁ బారితోషికములఁ బడసి రనరాదా? 'అర్థకృతే' అనుచోఁ గావ్యాదులనమ్మి యర్థమునుఁ బడసిరను విపరీతార్థ మేల చెప్పవలయును. పెక్కుకవులఁ దనయాస్థానమున నాదరించి మెప్పువడసిన హర్షవర్ధనుఁడు కాళిదాసాదుల ననుకరించి రత్నావళ్యాదుల రచించె ననరాదా? (ఈసందర్భమున నాంధ్రవాఙ్మయమున నాముక్తమాల్యదను బెద్దనార్యుఁడే రచించెనను వాదమును స్మరింపఁదగును.) రత్నావళ్యాదులు భాసునిచే రచింపఁ బడలే దనియు, భాసుఁడు హర్షవర్ధనుని కాలమునాఁటివాఁడు గాఁడనియు, మాళవికాగ్నిమిత్రపీఠికలోఁ దెలుపఁ బడినటుల కాళిదాసునకుఁ బూర్వుఁ డనియుఁ గవివిమర్శ మను గ్రంథ

1. Indian Historical Quarterly, Vol. I. Part 2. The Bhasa Problem by K. G. Sesha Iyer.

ము కావ్యప్రకాశికావ్యాఖ్యాకుల ననుసరించి సృష్టింపఁబడిన దనియు
మనము నిశ్చయింపనగును. కవివిమర్శములోని వనఁబడిన శ్లోకములు
సృష్టింపఁబడినవని పలువురు ప్రాచ్యపాశ్చాత్యపండితు లంగీకరించి
యున్నారు.

15. అవిమారకములోని 'ధర్మః ప్రాగేవ చిన్త్యః' (అంక-1 శ్లో 12)
అనుశ్లోకము శార్ఙ్గధరపద్ధతియం దుదహరింపఁబడినది. (శ్లో. 1805) క
నామ మనుదాహృతము. శార్ఙ్గధరునికి (క్రీ. శ. 14 వ శతాబ్దము) య
మారకము దెలియుననుట కిది నిదర్శనము.

16. వాక్పతిరాజు భాసునిజ్వలనమిత్రుఁ డనుటవలనను సూ
ముక్తావళియందు భాసనాటకము లగ్నింబరీక్షింపఁబడిన వనుటచేతన
జోనరాజువ్యాఖ్యానమువలనను, లావాణకదహనవర్ణనమే గాక భాసు
డు తననాటకముల నగ్నిని బెక్కుసారులు వర్ణన మొనర్చె ననియు నం
వలన నాతని కగ్నిమిత్రుఁ డనుసార్థకనామము గలిగె ననియు జ్యోతి
చంద్రఘటక్ గారు తమవ్యాసమున నిరూపించియున్నారు. ఆవ్యాస
నందే స్వప్నవాసవదత్తాది తిరువనంతపురనాటకముల నేయేపట్టుల న
వర్ణింపఁబడియున్నదో యవియన్నియుఁ జూపఁబడినవి.[1] పంచరాత్ర
నఁ బ్రథమాంకమునందలి 6 మొదలు 19 శ్లోకముల యజ్ఞశాలా
సందీపనము వర్ణింపఁబడినది.

17. మదరాసుప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున(RNo 27
'శాకుంతలచర్చా' అనువ్యాఖ్యానమునఁ జారుదత్త, పంచరాత్ర,
చరిత, దూతఘటోత్కచ, యవిమారక, స్వప్నవాసవదత్తము లు
హరణములుగఁ గైకొనఁబడినవి.[2] తద్వ్యాఖ్యానకర్త పేరు గాని, కాల
గాని తెలియుట లేదు. ఈవిషయము విపులముగ, పండిత వేంకటర
శర్మగారివ్యాసమున జర్చింపఁబడినది. త్రైవిక్రమ, భగవదజ్జుక,

1. Journal of the Department of Letters — Vol. XII Drama
Bhasa by J. C. Ghatak.
2. Indian Historical Quarterly Vol. V — Part IV.

వాసవదత్తాది నాటక ప్రశంసయుఁ గలదు. కవులనామము లుదాహ రింపఁబడ లేదు.

తిరువనంతరపుర నాటకములకు సంబంధించినంతవఱకు వ్యాఖ్యాన భాగము లిటుఁ జూపుదును.

చారుదత్తే పునః సూత్రధారస్యాపి ప్రాకృతమ్- తచ్చిన్త్యమ్- కర్పూరమంజర్యాంతు యుక్తమ్ సట్టకస్య ప్రాకృతాత్మకత్వాత్ - (పు12).

యథాచారుదత్తే- తత్రహి ఉపవాసపారణానిరత నటీప్రార్థనయా సూత్రధార ఆమంత్రణనియన్త్రణార్థం కంచిద్బ్రాహ్మణం విచిన్వన్ సాక్షా చ్చారుదత్తస్యవయస్యం మైత్రేయం దృష్ట్వా ఉపసృత్యనియన్త్రితవాన్— (పు 23).

తత్ర విక్రమోర్వశీయాదౌ మారిషం ప్రతి అస్య సూత్రధా రస్య స్వకార్యవచనమ్। భగవదజ్జుకాదౌ విదూషకం ప్రతి। అత్ర ారుసత్తే నటీం ప్రతి। నను దూతఘటోత్కచాదౌ నటాదిరహితేన ూత్రధారేణ స్థాపనా క్రియతే। ఏకాంకరూపకే ష్వేవ మితిచేత్ థం కల్యాణసౌగంధికాదౌ అనేకాంకే ష్వేవం దృశ్యతే కథం పంచ ాత్రే ? అనాటక ఏవమితిచేత్ కథం బాలచరితే... ... ...(పు. 14).

దూతఘటోత్కచే స్థాపనాయాం సూత్రధార ఆహ—

యాం త్యర్జున ప్రత్యశియానభీతా
యతోఽర్జునస్తాం దిశమీక్షమాణః
నరాధిపాః స్వాని నివేశనాని
సౌభద్రబాణాంకితపట్టసంజ్ఞాః-

తదేవ (దూతఘటోత్కచే) సూత్రధారస్య నివేద్యతాం నివేద్య ం ఇతి నైపథ్య భాషితం శ్రుత్వా... ... ...(పు. 28).

నాగానందచూడామణిప్రభృతౌ నట్యాసహ సూత్రధారేణ తా సూచనాస్థాపనే త్యుచ్యతే—నతు ఆముఖమితి—క్వచిదేవ ము చ్యతే యథా అవిమారక (తపతీ) సంవరణాదౌ— మాలతీమాధ పారిపార్శ్వకేన సహకృతా ప్రస్తావనేతి కథ్యతే- పునః స్థాపనేతి తే- అన్యత్ర తథాపిచ కథ్యతే- యథావిక్రమోర్వశీయాదిషు క్వచి

త్పునః సూత్రధారేణ కృతా సూచనా స్థాపనే త్యుచ్యతే- యథా బాలచరితస్వప్నవాసవదత్తాదిషు- (పు. 30).

తథాస్వప్నవాసవదత్తాయాం- 'ఏవ మార్యమిశ్రాన్ విజ్ఞాప యామి- అయే కింను ఖలు మయి విజ్ఞాపనవ్యగ్రే శబ్ద ఇవ శ్రూయతే- అంగ పశ్యామి- (నేపథ్యే)- ఉత్సరహ అం ఆ..........ఇత్యాది- ఉచ్యతే అత్రఖలు విస్మరణస్య కారణం విజ్ఞాపనవ్యగ్ర ఇతిసాక్షాదుక్తమ్- కీదృగిదమ్ విజ్ఞాపనం చేత్ ఉచ్యతే- భోః సభాసదః సాంప్రత మహం స్వప్నవాసవదత్తాం నామనాటకం ప్రయోక్ష్యే- తదవధానేన అను గృహ్యతా మితి—

ఈవ్యాఖ్యానభాగములవలనఁ దిరువనంతపురనాటకములు స్పష్ట ముగ నీవ్యాఖ్యానమున సూచింపఁబడిన వని నిర్ణీత మగుచున్నది.

18. జయదేవుఁడు తనప్రసన్నరాఘవనాటకమున భాసునికావ్య ములం గల ముఖ్యగుణము హాస మని 'భాసో హాసః' అనుటవలన సూచించియున్నాఁడు. తిరువనంతపురనాటకముల నీహాసము చక్కఁగఁ బోషింపఁబడిన దని పలువుర యభిప్రాయము- ప్రతిజ్ఞాయౌగంధరాయణ మునఁ జతుర్థాంకమున భటగాత్రసేవకులప్రసంగము హాస్యరసపూర్ణమై యున్నది. గాత్రసేవకుఁడు పానమత్తుఁడై

ధన్యా సురాభి ర్మత్తా ధన్యా సురాభి రనులిప్తాః
ధన్యా సురాభి స్స్నాతా ధన్యా సురాభి స్సంజ్ఞాపితాః
అథవా ఆత్మనః పుత్రదారాణాం కష్టం శృణ్వంతో యేనూఢా
నరాః సుసమృద్ధాః సురాతటాకమ్ న స్మరంతి—

అనుటఁ గేవలహాస్యరసపోషకము. మఱియు మధ్యమవ్యాయో గమున ఘటోత్కచుఁడు, తల్లియగుహిడింబ కాహారముగా భీమునిం గొనివచ్చుటయు, మధ్యముఁడగు బ్రాహ్మణబాలకునిఁ బిలువఁ బాండు మధ్యముఁ డగుభీముఁడు వచ్చుటయు హాస్యరసోత్కర్షము. అభిషేకనా కమున (అంక- 1) రాముఁడు సీతతో 'సుష్టు త్వక్లితమ్- అల్పమ్ తుల శీలాని ద్వంద్వాని సృజ్యంతే' అని నర్మోక్తు లాడుటయు నట్టిదే. స్వప్న నాటకమునందలి (అంక. 4 శ్లో- 9).

గుణానాం వా విశాలానాం సత్కారాణాంచ నిత్యశః
కర్తారః సులభా లోకే విజ్ఞాతారస్తు దుర్లభాః—

యనుశ్లోకము హాసమునకుఁ జక్కని యుదాహరణ మని ఘట
కగారు వ్రాసియున్నారు[1] (పు. 19).

మఱియు భాసుని వనబడు చాటుశ్లోకములలో

కపోలే మార్జారః పయ ఇతి కరా న్లేఢి శశిన
స్తరుచ్ఛిద్రప్రోతాన్ బిసమితి కరీ సంకలయతి
రతాంతే తల్పస్థాన్ హరతి వనితా ప్యంశుక మితి
ప్రభా మత్తశ్చంద్రో జగదిద మహో విప్లవయతీ—

ఈశ్లోకము భాసునిహాసముయొక్క నైజస్వరూపమును మనకు
దృగ్గోచర మొనర్చుచున్నది. తిరువనంతపురనాటకముల నిట్టిహాసము
కలుతావులఁ బ్రదర్శింపఁబడుట, జయదేవశ్లోకానుసార మివియే భాస
కృతము లని నిర్ణయింపనగును.

పైవిషయముల నిష్పక్షపాతబుద్ధితో విమర్శించిన యెడలఁ బ్రాచీ
నాలంకారికులకుఁ గవులకు స్వప్నవాసవదత్తాదినాటకములు దెలియు
ననియు, నందు మనకిపు డుపలబ్ధ మగు స్వప్నవాసవదత్తమునే భాసుని
దని వారు విశ్వసించి రనియు, భామహదండివామనులకాలమునాఁటికే
యీనాటకములు ప్రచారములో నున్నవనియు, దిఙ్నాగునకుఁ బ్రతిమా
నాటకము దెలియు ననియు, బాణుఁ డుదహరించిన భాసనాటకచక్ర
మిదియే యనియు దేలుచున్నది. ఆలంకారికులయొక్కయు, సుభాషితా
వళ్యాది గ్రంథకర్తలయొక్కయు గ్రంథముల సవిమర్శముగఁ బరికించినచో
నెన్నియో సమస్యలు బయలుదేఱును. గ్రంథకర్తృత్వనిర్ణయ మసాధ్య
మగును.

తిరువనంతపురస్వప్నవాసవదత్తము భాసకృత మనియు, బాణో
దాహృతభాసనాటకలక్షణము లీనాటకములకు వర్తించు ననియు నిర్ణయ
మగుచో, మిగిలిననాటకము లేకకర్తృకవాదముచే భాసునివే యగును.
అయిననిటఁ బ్రతిపక్షులు కేరళనాటకచక్రవాదమును ద్ఘోషించుచున్నారు.

1. Journal of the Department of letters Vol. XII.

5. కేరళనాటకచక్రము.

'నాంద్యంతే తతః ప్రవిశతి సూత్రధారః' అనియు, 'స్థాపనా' అనియుఁ గనఁబడు నాటకములు దాక్షిణాత్య(కేరళ)నాటకచక్రమునఁ జెప్పలు గల వనియు నంకు విశేషించి, యాశ్చర్యచూడామణి, దామక ప్రహసనము, కల్యాణసౌగంధికము మొదలగునవి శైలియందు భాసనాటకములనుఁ బోలియున్న వనియు, 'అయే కిం ను ఖలు మయి విజ్ఞాపన వ్యగ్రే శబ్ద ఇవ శ్రూయతే అంగ! పశ్యామి' అని కొన్ని నాటకములఁ గన్పట్టుచున్న దనియు, నందువలన భాసుఁడే వాని నన్నిటిని రచించె ననవలసి యున్నదనియు కేరళనాటకచక్రవాదులు వాదించుచున్నారు. కేరళదేశమున నేఁటికిని శాక్యారు లనఁబడు కుశీలవజాతివారిచేఁ బ్రదర్శింపఁబడు నాటకము లిరువదిమూఁ డనియు, వానికే కేరళనాటకచక్రమని పేరనియు, తిరువనంతపురనాటకములు భాసునివి కావనియు, భాసనాటకచక్ర మనుటకంటె కేరళనాటకచక్ర మనిన మేలనియు పిషరోటీపండితులు నిర్ధారణ మొనర్పఁ బ్రయత్నించిరి. వీరి వాదానుసారము కేరళనాటకచక్రమునకుఁ జెందిననాటకము లిట జూపఁబడినవి.

1-13 తిరువనంతపురనాటకములు.

14- సుభద్రాధనంజయము - కులశేఖరవర్మకృతము.

15- తపతీసంవరణము - ,,

16- ఆశ్చర్యచూడామణి - శక్తిభద్రవిరచితము.

17- నాగానందము - హర్షకృతము.

18- భగవదజ్జుకము - బోధాయనకవి.

19- మత్తవిలాసప్రహసనము - మహేంద్రవిక్రమవర్మ.

20- కల్యాణసౌగంధికము - నీలకంఠకవి.

21- శ్రీకృష్ణచరితము - (కవిపేరు తెలియదు).

22- విచ్ఛిన్నాభిషేకము - (ఇది ప్రతిమానాటకమునందలి ప్రథమాంకము. క్రీ. శ. 11 వ శతాబ్దమువాఁడగు భాస్కరరవివర్మవిరచిత మని ప్రతీతి).

23- మహానాటకము.

ప్రతిజ్ఞాయౌగంధరాయణములోని తృతీయాంకమును వీరు మంత్రాంకనాటక మని పేరిడి ప్రదర్శించుచున్నా రని గణపతిశాస్త్రిగారు వ్రాసియున్నారు. దామకప్రహసనమున గ్రంథకర్తపేరు గన్పడదు. దానిని విమర్శింపఁ గొంతభాగము కర్ణభారమునుండియుఁ గొంత స్వప్నవాసవదత్తమునుండియుఁ గైకొనఁబడినట్లు స్పష్టము. మఱియు నొకశ్లోకము కుమారసంభవములోనిది. వచనభాగము కొంత శాకుంతలములోఁ గలదు. ఇది స్వతంత్రకృతి యని చెప్పుటకు వీలులేదు. ఇది భాసునిది కాదని జాలీగారు (Jolly) నిర్ణయించియున్నారు.

కల్యాణసౌగంధిక, తపతీసంవరణ, సుభద్రాధనంజయములఁ గవిపేరు స్పష్టముగఁ బ్రస్తావనయందుఁ గానఁగును. మొదటిది నీలకంఠవిరచితము. మిగిలినవి కులశేఖరవర్మచేఁ బదునొకండవశతాబ్దమున రచితములు. ఆశ్చర్యచూడామణి శక్తిభద్రకృతము. శక్తిభద్రుఁ డున్మాదవాసవదత్తమునుఁ గూడ రచించె నని ప్రస్తావనయందుఁ గలదు. శూద్రకుని పద్మప్రాభృతకము, ఈశ్వరదత్తుని ధూర్తవిటసంవాదము, శ్యామిలకుని పాదతాడితకము లందును గ్రంథకర్తలనామములు గద్యములయం దీయఁబడినవి. శ్యామిలకుని గ్రంథమునఁ గవి యుత్తరదేశీయుఁ డనియు విశ్వేశ్వరునిపుత్రుఁ డనియుఁ దెల్పఁబడియున్నది. పైనాటకము లన్నియుఁ గేరళనాటకచక్రములోని వని యొప్పికొనినను, భాసనాటకములకును వీనికిని శైలిలో భేదము గలదు. మంగళశ్లోకముల ముఖ్యపాత్రసూచనయు లేదు. వీనిలో నాశ్చర్యచూడామణి యొక్కటియే భాసనాటకములఁ గొంతవఱకుఁ బోలియున్నది. పండిత హీరానందశాస్త్రిగా రీవిషయమును దమగ్రంథమున జర్చించియున్నారు (పు 14, 15, 16).[1] ప్రతిమాభిషేకముల రచించినకవి యాశ్చర్యచూడామణిని రచియింప నవసరము లేదు. కథయు రామాయణము ననుసరింపక పెక్కుమార్పులను జెందియున్నది. కథాసంవిధానము, పాత్రపోషణాదికములఁ గాంచినచో నది తరువాతి గ్రంథ మనక తప్పదు. శక్తిభద్రుఁడు కొంతవఱ కభిషేకనాటకము ననుస

1. Bhasa and the authorship of the thirteen Trivendrum plays — No. 28. Memoirs of Archaelogical Survey of India.

రించెను. రంగమున జటాయుమరణము, కొన్నితావుల భాసునిపద-
మును గైకొనుటయు దీనిని స్పష్టపఱచుచున్నది. శక్తిభద్రుఁడే తిరువ
పురనాటకముల రచించియుండు ననుకుప్పుస్వామిశాస్త్రి. పిషరొటీగా
వాదములను బూర్తిగ ఖండించి శైలిని బట్టియుఁ, గథానిధానమును
యుఁ, బ్రస్తావనాభరతవాక్యములను బట్టియు శక్తిభద్రుఁ డెన్నఁటికిని తి
వనంతపురనాటకకర్త గానేరఁ డని పరాంజపీగారు తమవ్యాసమున సి
పించియున్నారు.[1] ప్రతిమానాటకమునందును నాశ్చర్యచూడామణి
దును గలసీతాపహరణవృత్తాంతమును బోల్చిచూచో నిది విస్పష్టము
ఆశ్చర్యచూడామణియందలి యంగుళీయకచూడామణుల ప్రభావవృత్తాం
తమును దిరువనంతపురనాటకకర్త రచించియుండఁడు. ఇరువుర నాటక
నాపద్ధతులే వేఱు.

ప్రస్తావనయందుఁ గలసూచనలచే నాశ్చర్యచూడామణి దా
క్షిణాత్యకవులచే రచియింపఁబడిన ప్రథమనాటక మేమో యని తో
చుచున్నది. 'సికతాః తైలము త్పాదయంతి; యది దక్షిణస్యాం ది
నాటకనిబంధన' మను నటీవాక్యమును, 'గుణాః ప్రమాణాన దిశా
విభాగః' అనుసూత్రధారుని వాక్యమును దీనిని దృఢపఱచుచు-
నీలకంఠకులశేఖరవర్మ గ్రంథము లాశ్చర్యచూడామణి యనంతరము ర
పఁబడినవి. శక్తిభద్రుఁడు శ్రీశంకరాచార్యులవారి శిష్యుఁ డనియు, నా
ర్యచూడామణి యేకారణముననో యగ్నిలో నశింప, వారు తమధా
శక్తివలన, దానిని దిరుగ రచింపఁజేసి రనియు మళయాళదేశమునఁ ప్ర
గలదఁట.

మఱియుఁ గులశేఖరవర్మకాలమున- క్రమదీపికా, అత్తప్ర
మను గ్రంథములు రచింపఁబడె ననియు, నందు రెండవదానిలోఁ
నాలుగునాటకములు ప్రదర్శింపఁబడుచుండినటులు సూచింపఁబడె నని
పిషరొటీగారు వ్రాసియున్నారు. తపతీసంవరణసుభద్రాధనంజయము
ఆశ్చర్యచూడామణి, కల్యాణసౌగంధికము, నాగానందము, కృష్ణ

---

1. Bhasa Versus Saktibhadra by S. M. Paranjpe-Annals of Bhandarkar Institute Vol. IX. P. 9.

ు, భాసుని పేరఁబడునాటకములలో నెనిమిదియును జేర్పఁబడినవఁట.
క్తిభద్రుఁ డున్మాదవాసవదత్తమును, ఆశ్చర్యచూడామణిని రచియించిన
లఁ జేర్పని మిగిలినకృతులనుఁ జేర్పన మఱచునా? అందును మిన్న
గు స్వప్నవాసవదత్తమునే వదలి యుండునా? నీలకంఠశక్తిభద్రకుల
ఖరవర్మ లీనాటకముల రచించినటులు దెల్పు నాధారము లేమియును
సరావు. అది యసంభవము. భాసనాటకచక్ర మనుటకంటె, కేరళ
టకచక్ర మని కాని శాక్యారునాటకచక్ర మని కాని యనవలయు
ని పిషరోటీ కుప్పుస్వామిశాస్త్రిగార్ల యాశయము. మన మీనాటక
ల నేచక్ర మని పిలిచినను, గ్రంథకర్తృకత్వనిర్ణయ మందువలన సిద్ధిం
దు. ఉన్మాదవాసవదత్తాస్వరూప ముపలబ్ధముగాని యది యే ప్రతిజ్ఞా
గంధరాయణ మై యుండు నని యొకమాఱును, వీణావాసవదత్త[1] మై
యుండు నని యొకమాఱును, శ్రీశాస్త్రిగా రూహించుచున్నారు. ఉన్మా
వాసవదత్తాకర్త యగుశక్తిభద్రుఁడు ప్రతిజ్ఞాస్వప్ననాటకముల రచించె
నుట యుక్తియుక్తము గాదు. ఉన్మాదవాసవదత్తమే స్వప్ననాటక మను
రానందశాస్త్రిగారి యూహయు సహేతుకముగఁ గన్పట్టదు. స్వప్నో
దపదములు సమానార్థకములును గావు.

మనకుఁ దిరువనంతపురనాటకప్రతులు కేరళదేశముననే దొరకిన
నుటఁ గేరళనాటకచక్రమునకుఁ జెందిన వనియు, నాధునికము లనియు
నుట యసమంజసము. కేరళదేశమునకుఁ జెందిన వని నిరూపించుటకు
కుప్పుస్వామిశాస్త్రిగారు తమ యాశ్చర్యచూడామణిపీఠికయందుఁ
న్ని వింతవిషయములను వ్రాసిరి. ప్రతిజ్ఞాయౌగంధరాయణమున ద్వితీ
యాంకమున 'కిం సంబన్ధో నిశ్చితః' అను దేవివాక్యమును 'ఏవం సం
బన్ధం మన్యతే మహాసేనః' అను యౌగంధరాయణవాక్యమును గేరళ
సంబంధవివాహముల సూచించు నని వ్రాయుట యొకటి. ఆశ్చర్యచూడా
మణికర్తయే తిరువనంతపురనాటకముల రచియించె ననుట కున్మాదవాసవ

1. ఇది మదరాసు ప్రాచ్యపరిశోధకసంఘమువారిచేఁ బ్రకటింపఁబడినది. గ్రంథ
కర్త పేరు తెలియదు.

దత్తమే ప్రతిజ్ఞాయౌగంధరాయణ మనుట రెండవయది. క్రీ. శ. 1
శతాబ్దమునాఁటి నాటకముల భాసుని కంటఁగట్టుచున్నా రని ప్రతి
లయాశయము. అట్టి యుద్దేశముతోఁడనే వీలయినంత యాధునికత న
దించుటకు వీరు యత్నించుచున్నారు. ప్రతిమానాటకమునందు (అ
5) 'భోః కాశ్యపగోత్రోఽస్మి! సాంగోపాంగం వేద మధీయే, మా
యం ధర్మశాస్త్రం, మాహేశ్వరమ్ యోగశాస్త్రమ్, బార్హస్పత్య
శాస్త్రమ్, మేధాతిథే ర్న్యాయశాస్త్రమ్, ప్రాచేతసం చ శ్రాద్ధకల్పం
అను వాక్యమునందలి మేధాతిథిరచిత మగు న్యాయశాస్త్ర మెద్ది
విమర్శించుచు, 10, 11, శతాబ్దముల మనుధర్మశాస్త్రమునకు వ్యా
న మొనర్చిన మేధాతిథియే యిం దుదహరింపఁబడె నని స్థిరపఱి
అతఁడు మనుస్మృతికి వ్యాఖ్యాన మొనర్చెను గాని న్యాయశాస్త్ర
ను రచించియుండలేదు. అదియు నుగాక కవి శాస్త్రములను వేర్వే
నిరూపించి వానినిఁ బ్రథమమున రచియించినవారినిఁ జేర్కొనియున్నా
డు. అందువలన న్యాయశాస్త్రకర్త యగు మేధాతిథి 10 వ శతాబ్ది
వాఁడు కానేరఁడు. ధర్మశాస్త్రరచయిత యగు మనువును స్మరించి
తని వ్యాఖ్యాత నేల పేర్కొనవలయును? ఎటులయిన నీనాటకముల క
చీనత నాపాదింప యత్నించుటచే నిట్టివిపరీతములు వ్రాయవలసివచ్చి

భాసశత్రువువారును దమశక్త్యనుసారము భాసుని పాణి
బూర్వుఁ డని స్థిరపఱుప యత్నించుచున్నారు. కాళిదాసునకుఁ బూ
డని మాళవికాగ్నిమిత్రమునఁ గలదే! భరతునికిని బాణినికిని బూ
డని యేల స్థిరపఱుప యత్నింపవలయును. ఇదియు నిరాధార మని
యపరిశోధకు లెఱుంగకమానరు.

6. భాసపాణినిపతంజలులు.

భాసనాటకములయం దపాణినీయము లగు ప్రయోగము
పెక్కులు గలవు. భరతశాస్త్రవిరుద్ధము లగువిషయము లున్నను,
తునియమాంతర మట్లు కవి స్వతంత్రుఁడై రచించి యుండవచ్చు నని యి
ఇంతకుఁ నిరూపింపఁబడినది. ఆర్ష ప్రయోగములు, అపాణినీయములు

ఎన ప్రాచీనకవి యనియుఁ బాణినికిఁ బూర్వుఁ డనియు ననరాదు. ఇది
ము గవి స్వతంత్రతనే సూచించును. రామాయణమహాభారతములం
ను గాళిదాసాదుల గ్రంథములందును నట్టి ప్రయోగము లెన్నియేని
వు. వానిని మహాకవి ప్రయోగము లని శిరసావహించుచున్నాము.
ర్థ టన్మృతిమున్నగు గ్రంథముల నిట్టివానిని వైయాకరణులు సమర్థింప
యత్నించుటయు విశదము.

కాళిదాసుని గ్రంథముల త్రియంబకమ్[1] (కుమారసంభ- 3-44)
నయనవృక్షోత్థాత పంకోపమేయామ్ (మేఘ.. 1-56 వాలిళ్ల ప్రతి),
శయాం ప్రథమమాస (రఘు. 9-61), ప్రభ్రంశయాం యో నహు
ంచకార (రఘు. 13-36), సంయోజయాం విధివదాస(రఘు. 16-86),
తపయదినస్థాయిహంసాః (మేఘసం- 1-24-) మొదలగు ప్రయోగ
ములు గలవు.

మల్లినాథుఁ డిట్టి ప్రయోగముల నెట్లు సమర్థింప యత్నించెనో
యాతని వ్యాఖ్యానమునఁ జూడనగును. కాళిదాసాదులవలెనే మహాకవి
సుఁడు నూ, పాణినీయవిరుద్ధము లగు ప్రయోగముల వాడియున్నాఁడు.
నిలోఁ గొన్నిటి నిటఁ జూపుదును. పలుతావుల నాత్మనేపదమునకుఁ
రస్మైపదమును, బరస్మైపదమున కాత్మనేపదమునుఁ బ్రయోగింపఁబడి
). ఆక్రియలు భాసుని కాలమున నుభయపదులుగ వాడఁబడుచుండె
) మన మూహింపవలసి యున్నది.

(1) అపరిచయాత్తు న శ్లిష్యతే మే మనసి- స్వప్నవా- అంక. 1
(2) ఆపృచ్ఛామి భవంతౌ- ,,
(3) సాధుజనహస్తంగతైషా నోత్కంఠిష్యతి ,,
(4) దైవప్రామాణ్యాద్భ్రశ్యతే వర్తతేవా- ప్రతిజ్ఞా- అంక. 1
(5) కథ మగణితపూర్వం ద్రక్ష్యతే...శ్రోష్యతే- ,,

---

1. మేఘసందేశమున (1-62) త్ర్యంబకపాట్టహాసః అనియు, రఘువంశమున
-51) త్ర్యంబకమౌళిమాలామ్ అనియుఁ గూడఁ బ్రయోగింపఁబడినది,

(6) జితఇతిపునరేనం రుమ్యతేవా సుభద్రః- పంచరా- అంక.
(7) స్త్రీగతాం పృచ్ఛసే కథాం- ,,
(8) పీజంతో మలయానిలా అపి- అభిషేక- అంక. 3
(పీజయంతః అని యుండవలయును)
(9) సీతాం సమాశ్వాసితుం (సమాశ్వాసయితుం)- అభిషేక
(10) యావదహముచ్ఛ్వసామి (ఉచ్ఛ్వసిమి) ప్రతిజ్ఞా-
(11) హస్త్యశ్వరథపదాతీని విజయాంగాని- ,,
(12) గృహ్యా చాపం కరేణ (గృహీత్వా)- (దూతఘటో)
(13) బుజ్ఝాయతాంచముఖతోరణలోలమాలాం (స్వప్న-అంక
(14) ప్రథమమభికాంక్షేహిమనసా- (ప్రతిజ్ఞా- అంక. 2)

మఱియు, కాళిదాసాది కవులందఱును 'విశ్రామశబ్దము నుపయో
గించి యున్నారు. పాణినీయమతానుసార మిది విశ్రమ మనియే ప్రయో
గింపవలెను. మల్లినాథుఁడును మేఘసందేశమునందలి (1-26 వ
ప్రతి) 'విశ్రామహేతోః' అనుదానికి వ్యాఖ్యాన మొనర్చుచుఁ శ
నీయమున వృద్ధి నిషేధింపఁబడినను జాన్ద్రి వ్యాకరణమున వృద్ధి వి
ముగఁ గలుగు నని సమర్థించి యున్నాఁడు. భాసమహాకవి ప్రాచీనర
మగు విశ్రమమునే యుపయోగించెను (స్వప్నవా- 1- అథ కస్మిన్
దేశే విశ్రమయిష్యే...) ఇది భాసుని ప్రాచీనత్వమును, జాటుచున్న
కొండొక మతము.

గణపతిశాస్త్రిగారు తమస్వప్నవాసవదత్తోపోద్ఘాతమున,
సుఁడు పాణినికి సమకాలికుఁ డగు ననియు, 'నవం శరావమ్మ'ను శ్లో
కౌటిల్యునియర్థశాస్త్రమునఁ గైకొనఁబనుట దానిని విశదీకరించు నని
వ్రాసిరి. మఱియుఁ బ్రతిజ్ఞాయౌగంధరాయణమున (అంక- 3).

'ఉపాయమాత్రకేణ శ్రమణకేనాథయం దీయతే' 'భోః శ్రమ
భగవన్' ...అను ప్రయోగములును, అవిమారకమునందలి (అంక
'యజ్ఞోపవీతేన బ్రాహ్మణః; చీవరేణ రక్తపటః; యది వస్త్రం వ
యామి శ్రమణకో భవామి' అనునదియు బౌద్ధశ్రమణకులఁ గూర్చిన

ంచే, క్రీ. పూ. 6 వ శతాబ్దప్రాంతమున నీనాటకములు రచింపఁబడి యుండ నగుననియు నీకు వాదించుచున్నారు. ఈవాదములు సరి కావు. ర్థశాస్త్రమునందలి 'నవం శరావమ్'ను శ్లోక మిటీవలలో విమర్శింపఁ సినది. బౌద్ధమతము క్రీ. శ. 5, 6 శతాబ్దములవఱకు విశేష ప్రచా ము నంది యున్నది. శ్రమణకపదము క్రీ. పూ. 6 వ శతాబ్దమునాఁటి ౌద్ధమతమునే సూచింపదు. దానిని బట్టి భాసునికాలనిర్ణయ మొనర్ప లులేదు. భాసుఁడు పాణినికి సమకాలికుఁ డని కాని, క్రీ. పూ. 6 వ తాబ్దమునఁ గలఁ డని కాని నిర్ణయించుటకుఁ దగినయాధారములు గాన ావు. క్రీ. పూ. 2 వ శతాబ్దమువాఁ డగు పతంజలి (150 B. C.) తన హాభాష్యమునఁ గంసవధ, బలిబంధ మనునాటకములను, వాసవదత్త నునాఖ్యాయికను దెలిపి, భాసుని గాని భాసనాటకములను గాని ్కొని యుండలేదు. అందువలన భాసుఁడు పతంజలి కర్వాచీనుఁ డని నము నిర్ధారణ మొనర్చుటయే సమంజసము. భాసునినాటకముల ర్శక, ప్రద్యోత, వత్సరాజులచరితములు గలవు. ఉదయనుఁడు క్రీ.పూ , 6 శతాబ్దములవాఁ డని చారిత్రవేత్త లందఱుఁ దెలుపుచున్నారు. ిటియు భాసకాలమును నిర్ణయ మొనర్పదు.

7. భాసుఁడు - అశ్వఘోష కాళిదాస హర్షవర్ధనులు.

బుద్ధచరితాదిగ్రంథముల రచియించిన అశ్వఘోషుఁడు బహుప్రా ఁ డనియుఁ గాళిదాసునకుఁ గొన్నిశతాబ్దము లయినను బూర్వుఁ ి యుండు ననియుఁ బలువు రభిప్రాయపడుచున్నారు. క్రీ. శ మొదటి తాబ్ద మని కొందఱును, క్రీ. పూ. మొదటిశతాబ్ద మని కొందఱును లంచుచున్నారు. కాళిదాసున కర్వాచీనుఁ డని యు వాదము లేకపో దు. కాని ప్రాచ్యపాశ్చాత్యులలోఁ గాళిదాసునకుఁ బూర్వుఁ డనువా మే ప్రబలి యున్నది. ఈతఁడు కనిష్కుని (78 A. D) కాలములోని ాఁ డనియు, నాతనికి మతగురువు వై యుండె ననియు నీకు తలంచు న్నారు. ఈతనిచేఁ రచింపఁబడిన బౌద్ధనాటకభాగము లిటీవల దొర వి. ప్రతిజ్ఞాయౌగంధరాయణమున (అంక. 1-18)

కాష్ఠా దగ్నిర్జాయతే మథ్యమానాత్
భూమి స్తోయం ఖన్యమానా దదాతి
సోత్సాహానాం నా స్త్యసాధ్యం నరాణాం
మార్గారబ్ధాః సర్వయత్నాః ఫలంతి.

ఈశ్లోకము బుద్ధచరితమున (13 సర్గమున)

కాష్ఠం హి మథ్నన్ లభతే హుతాశం
భూమిం ఖనన్ విందతి చాపి తోయమ్
నిర్బంధినః కించన నా స్త్యసాధ్యం
న్యాయేన యుక్తంచ కృతంచ సర్వమ్.

ఈశ్లోకమునుఁ బోలియున్నది. వీని పౌర్వాపర్యముల నిర్ణయించుచు గణపతిశాస్త్రిగారు భాసునిదే ప్రాచీన మనిరి. మఱికొంద ఱశ్వఘోషుని దనిరి. రెండుశ్లోకములను బరిశీలించినచో నశ్వఘోషుని శ్లోకమునకు భాసుఁడు మెఱుఁగు పెట్టినట్టులు గాన్పించును అశ్వఘోషుని కర్వాచీనుఁ డగుట భాసుఁడు క్రీ. శ. 1, 2 శతాబ్దములవాఁ డై యుండు నని తోఁచును. వీరినాటకములందు గలప్రాకృతభాషను బరిశీలించి భాసుఁడే యర్వాచీనుఁ డని డాక్టరు వూల్నరు (Woolner) గారు వ్రాసిరి.

ప్రాచీనకవులలో గాళిదాసుఁడు భాససౌమిల్లకకవిపుత్రులను బేర్కొని యున్నాఁడు. కవిపుత్రుఁ డెవరో నిర్ణయింపఁబడలేదు. సౌమిల్లకుఁడే పాదతాడితకకర్త యగుశ్యామిలకుఁ డని కొందఱమతము. కాని బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు తమచతుర్భాణియుపోద్ఘాతమున శూద్రకకథను విరచించిన సౌమిల్లుఁడు వే ఱనియుఁ బాదతాడితకకర్త యగుశ్యామిలకుఁడు తొమ్మిదవశతాబ్దమువాఁ డనియు నుదీచ్యదేశమువాఁ డనియు విశ్వేశ్వరదత్తునిపుత్రుఁ డనియు వ్రాసియున్నారు. పాదతాడితకశైలియు నాయూహనే బలపఱచుచున్నది. భాసుఁడు పెక్కునాటకముల రచియించి ప్రథితయశస్కుఁ డగుటచే గాళిదాసుఁ డతని ననుకరించెను. భాసనాటకముల శాకుంతలాదులయందువలెఁ బాత్రపోషణకథాసంవిధానము లంతగఁ గానరావు. మృదుమధురమగుశైలితోఁ గథ త్వరి

తముగ నడచుచుండును. దృష్టాంతోపమార్థాంతరన్యాసములు కొలఁదిగ నుండును. ఈ క్రిందియనుకరణముల గాంచినచోఁ గాళిదాసుఁడు భాసుని భావముల కెట్టిమాతనశోభను ఘటింపఁ జేసెనో విశద మగును.

1. 'ఆకృతిరేవ భర్తృదారికాయా అలంకార ఇతి భణామి' అవి- అంక-4.
   సర్వశోభనీయం సురూపం నామ. ప్రతిమా- అంక-1
   సర్వ మలంకారం భవతి సురూపాణాం- అవి- అంక-2
   కి మివ హి మధురాణాం మండనం నాకృతీనాం- శాకుం-1-17
   ఈభావమునే 'సరసిజ మనువిద్ధం శైవలేనాపి రమ్యం' ఇత్యాద్యుపమానములతో విశదీకరించినాఁడు.

2. మోస్యాః శిరః క్లామ్యతి దర్పణేపి
   సనైతి ఖేదం కలశం వహంత్యాః
   కష్టం వనం స్త్రీజనసౌకుమార్యం
   సమం లతాభిః కఠినీకరోతి - ప్రతిమా. 5 3
   ఈభావమునే మాన్చి వృక్షసేచన మొనర్చు శకుంతలను గాళిదాసుఁడు చక్కఁగ వర్ణించియున్నాఁడు.
   ఇదం కిలా వ్యాజమనోహరం వపు
   స్తపఃక్షమం సాధయితుం య ఇచ్ఛతి
   ధ్రువం స నీలోత్పలపత్త్రధారయా
   సమిల్లతాం ఛేత్తు మృషి ర్వ్యవస్యతి- శాకుం-1-16

3. అభిషేకనాటకమునందలి (అంక-4)
   యస్యాం నప్రియమండనాపి మహిషీదేవస్య మండోదరీ
   స్నేహా ల్లుంపతి పల్లవాన్ నచపునర్వీజతి యస్యాం భయాత్
   అను శ్లోకభావమునే గైకొని
   నాధత్తే ప్రియమండనాపి భవతాం స్నేహేన యాపల్లవం-
   అనికాళిదాసుఁడు రచించినటుల స్పష్టము-

4. విస్రబ్ధం హరిణా శ్చరం త్యచకితా దేశాగత ప్రత్యయాః-
   స్వప్నవా-1-12
   విశ్వాసోపగమా దభిన్నగతయః శబ్దంసహంతే మృగాః- శాకుం-1-13.

శ్రీ రాధామాధవము.

(ఆంధ్రసాహిత్య పరిషత్కార్యాలయమునకు విమర్శనార్థము పంపఁబడినది)

నిడుదవోలు వేంకటరావుగారు, బి. ఎ., కాకినాడ.

—: గ్రంథవివరణము :—

ప్రాచీనాంధ్ర ప్రబంధరత్నమగు నీ రాధామాధవము, రాధామాధవబిరుదాంకిత చింతలపూఁడి యెల్లనార్య ప్రణీతమై, శ్రీ కపిలేశ్వరపురాధినాయకులచేఁ బ్రకటితమైనది. ఈ ప్రబంధము బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రులవారిచేతను, శ్రీ పీఠికాపురసంస్థానాస్థానవిద్వత్కవులు ఓలేటి వేంకటరామశాస్త్రులవారిచేతను సంస్కృతమై, విమర్శాదర్శక పీఠ రాజకృత మగు నలువదియెనిమిదిపుటల మునిఁగలుపుతో వెలయుచున్నది.

ఇందైదాశ్వాసములును 1172 గద్యపద్యములును గలవు. ముద్రితగ్రంథమున మూఁడువందలనలువదియాఱుపుటలు గలవు. గ్రంథము రమణీయముగఁ గాకినాడముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడినది. మూల్య మొక్క రూపాయయు నెనిమిదణాలుమాత్రమే.

—: గ్రంథ ప్రకటన ప్రశంస :—

సాహితీసమరాంగణసార్వభౌముఁ డని ప్రఖ్యాతిఁ గాంచిన శ్రీకృష్ణదేవరాయలకాలమున వెలువడిన ప్రౌఢాంధ్రప్రబంధములలో నొకటియై యిన్నియొన్నఁటిదనుకఁ గాలగర్భమున నడఁగియున్న యీ రసవత్ప్రబంధమును నింతరమణీయముగ నచ్చొత్తించి యాంధ్రవిద్వల్లోకమునకు సమర్పించిన స్వస్థానవేషభాషాభిమానమాననీయులు గావ్యగీతిప్రియులు, విద్వత్ప్రభువులు కపిలేశ్వరపురాధినేతలు నగు శ్రీ బలుసు బుచ్చిసర్వారాయఁడు బహద్దరు జమీందారువారి భాషాపోషకత్వమును రసగ్రహణపారీణతయును మహోదారత్వమును నెంతయేని గొనియాడఁదగి యున్నవి. ఆంధ్రవాఙ్మయచరిత్రమునకును నందు ముఖ్యముగఁ బ్రబంధపరిణామచరిత్రమునకును నిట్టి గ్రంథప్రకటన మెంతయో యు

నావశ్యకము. ఈ గ్రంథప్రకటనమువలన శ్రీజమీందారువారు సాహిత్యోపాసకులకే గాక వాఙ్మయచరిత్రకారులకుఁగూడ నుపకారము గావించి ధన్యులైరి.

—: కవివిషయము :—

రాధామాధవకవి పాఠకలోకమునకుఁ గ్రొత్తవాఁడైనను, పరిశోధకులకుఁ బరిచితుఁడే- ప్రాఁతవాఁడే-

కవిజీవితమునందును, కవులచరిత్రమునందును రాధామాధవకవి శ్రీకృష్ణదేవరాయలను దొలుత దర్శించుసందర్భమున, నల్లసాని పెద్దనార్యుఁడు, రాధామాధవకవిని, 'నగరు, తగరు, తొగరు, వగరు' అను పదములు ప్రాసస్థానములయందుంచి రామాయణపరముగఁ బద్యముఁ జెప్పుమన్నట్లును, నీతఁడు తత్క్షణమే యాశువునఁ బద్యముఁ బూరించినట్లును, నట్లే పిమ్మట భారతభాగవతపరములుగాఁ గూడఁ జెప్పుమన్న నట్లే పూరించినట్లును దెలుపఁబడియున్నది. పదునైదేండ్లకు మున్నింతకంటె రాధామాధవకవిం గూర్చి తెలియలేదు. ఈతరువాత నీతని గ్రంథములు రాధామాధవము గాక, తారకబ్రహ్మరాజీయము, విష్ణుమాయానాటకము నను మఱి రెండు ప్రబంధములు లభ్యములైనవి. వీనివలన నీకవి. "రాధామాధవ మచ్యుతాంకితముగాఁ బ్రౌఢక్రియంజెప్పి తన్మాధుర్యంబునఁ గృష్ణరాయవిభుఁ గర్ణాటేశు మెప్పించి నానార్థాత్మ ప్రతిమాన సత్కృపులలో భ్రామణశ్రేణితో రాధామాధవనామమందిన జగత్ప్రఖ్యాత చారిత్రుఁ" డనియు, శ్రీవత్సగోత్రుఁ డనియుఁ గామయప్రభుపుత్రుఁ డనియు మదనగోపాలమహామంత్రానుష్ఠానపరుఁ డనియుఁ దెలియుచున్నది.

రాధామాధవకవి గ్రంథములలో నీరాధామాధవము గాక విష్ణుమాయానాటకము గూడ ముద్రితమైనది. ఇయ్యది క్రీ. శ. 1934 సంవత్సరమున మదరాసు విశ్వవిద్యాలయప్రాచ్యపరిశోధనాలయశాఖా ప్రచురణములలో మూఁడవదిగఁ దత్పరిశోధనాలయాంధ్రభాషోపన్యాసకులు శ్రీకోరాడ రామకృష్ణయ్య ఎమ్. ఏ. గారి సంపాదకత్వమున వెలువడి

నది. ఇఁక మిగిలినది తారకబ్రహ్మరాజీయము. దీని ప్రతి యాంధ్రసాహిత్యపరిషత్పుస్తకభాండాగారమునఁ గలదు. ఇయ్యది యచ్యుతదేవరాయల యొద్ద కందాచా(వా)రలేఖకుఁ డగునంజయతిమ్మనునకుఁ గృతియై, యచ్యుతదేవరాయల భాషాపోషకత్వమును జారిత్రకవిషయములు గలిగిన యవతారికతో నొప్పుచున్నది. ఇదిగూడ ముద్రితమయ్యెనేని రాధామాధవకవిప్రతిభయు నాంధ్రవాఙ్మయమున నాతనికిఁగల స్థానమును సువ్యక్తముగాఁ గలవు.

రాధామాధవకవి కాలము కులగోత్రములు మున్నగువానిఁ గూర్చి స్పష్టముగఁ దెలిసికొన వీలగుచున్నను నాతని నివాసముం గూర్చి స్పష్టముగఁ దెలిసికొన వీలు లేకున్నది.

రాధామాధవకవి యింటిపేరు చింతలపూఁడివా రని తెలియుచుండుటచేతను సాధారణముగ నింటిపేరులు గ్రామనామములుగ నుండుటచేతను చింతలపూఁడి గ్రామము లాంధ్రమండలములలో విశాఖపట్టణము, గోదావరి, కృష్ణ, గుంటూరుమండలములలో నుండుటచేతను నిందేదియు నిర్ధారింప ననువుపడుట లేదు. విష్ణుమాయానాటకపీఠికయం దీతఁడు గోదావరికృష్ణామధ్యదేశమువాఁ డనియు వేఁగీదేశీయుఁడనియు సంపాదకు లూహించినారు. ప్రకృతగ్రంథపీఠికయందు విమర్శాదర్శకు లీతఁడు గుంటూరుమండలమున రేపల్లె తాలూకాలోని చింతలపూఁడి నుండి లేక నెల్లూరిమండలమున దర్శితాలూకాలోని చింతలపూఁడిగ్రామమునుండి రాయల దర్శింప వెడలి కృష్ణామండలమున నెల్లూరితాలూకాయందలి చింతలపూఁడిలో నివసించియుండు నని వ్రాసియున్నారు.

ఈయభిప్రాయము లిట్లుండ నీకవి కళింగదేశవాస్తవ్యుఁ డనియు నందు ముఖ్యముగ విశాఖపట్టణమండలములోని వీరవిల్లితాలూకాయందలి చింతలపూఁడి గ్రామమున నుండువాఁ డనియెడువిషయముఁ గూడ సంప్రదాయసిద్ధమై యున్నది. ఇందుల కుపబలముగా నిప్పటికిని చింతలపూఁడివారు శ్రీవత్సగోత్రకు లాప్రాంతమునఁ గలరు. మఱియు నీ

రాధామాధవకవి తొలుత విశాఖపట్టణమండలాంతర్గత మగు పొట్నూరును బరిపాలించిన మేడిసీరావువారి* యాస్థానమున నుండెడివాఁడనియు, శ్రీకృష్ణదేవరాయలవారు కళింగమును గజపతులను జయించి పొట్నూరున జయస్తంభము నిలిపి నగరమున కేఁగినపిదప గజపతులయాస్థానమున నున్న లొల్ల లక్ష్మీధరుఁడు దివాకరుఁడు మున్నగు సుప్రఖ్యాతకవులు మహావిద్వాంసులు తమ యాస్థానములను విడచి విజయనగరమున నివాసమేర్పఱుచుకొని రాయలయాస్థానమున నున్నట్లే యీయాంధ్రకవియగు రాధామాధవకవి కృష్ణదేవరాయలు పొట్నూరుజయించిన వెనుక శ్రీకృష్ణదేవరాయని యాస్థానమున కేఁగి, యాతనిని గవితాశక్తిచే మెప్పించి పేర్వడసె ననియుఁ 'గవికావ్యప్రశంసాచంద్రిక' యందు వ్రాయఁబడియెను. కావుననే కళింగకవి యగు తిరుమలరాజు సూరపరాజకవి-తనద్రౌపదీపరిణయకావ్యమునఁ బ్రాచీనకవుల స్తుతించు సందర్భమున రాధా మాధవునిఁ గూడఁ జేర్కొనినాఁడు.

శ్రీనాథాఖ్యునిఁ బోతరాజకవిఁ బ్రేరిన్ సోమునిన్ భీమునిన్
ధీనిస్తంద్రు ననంతు భాస్కరు వచోధిన్ బెద్దయామాత్యు ని
త్యానందంబున ముక్కు తిమ్మనను రాధామాధవున్ మున్నగా
సీనానావనిఁ గల్గు నాంధ్రకవితాహేలాఢ్యులం గొల్చెదన్.

రాధామాధవకవి రాధామాధవము, పింగళి సూరన ప్రభావతీప్రద్యుమ్నమునకు మార్గదర్శక మైనట్లును, విష్ణుమాయానాటకము రోసనూరి వేంకటపతి విష్ణుమాయానాటకము, ఎరగుడిపాటి వేంకటకవి విష్ణుమాయానాటకము, కంకంటి పాపరాజకృత విష్ణుమాయావిలాసము మొదలగు కృతులకు నాధారమైనట్లును నీతని తారకబ్రహ్మరాజీయము, పలువురుకళింగాంధ్రకవుల కుపజీవ్య మైనది. తారకబ్రహ్మరాజీయము

*మనుచరిత్రమున, 'అభిగతిలకృష్ణరాయలు' అనుపద్యములోఁ గళింగమేదినీ విభుఁ డనఁగా "కళింగరాజు" అని కాదు. మేదినీరావువారను నింటిపేరుగల రాజని యర్థము. ముద్రితమను చరిత్రముల నీయర్థము వ్రాయఁబడియుండలేదు. 'మేదినీరాయ వ్యాఘ్రవేట కాఁడుఁ' అనునది పూసపాటివారి బిరుదములలో నొకటి.

రాధామాధవకవి వ్రాసినవెనుక కళింగకవులగుకొటికలపూఁడి వేంకటకృష్ణసోమయాజి, ఆతనిపుత్త్రుఁడు కోదండరామయజ్వ, అనుమంచి జగన్నాథకవి మొదలగువా రీగ్రంథవిషయమును దిగి పద్యకావ్యములు వ్రాసి యున్నారు. రాధామాధవకవిని కవిస్తుతులయందు స్తుతించినకవి పై కళింగకవి యొకఁడే కానఁబడుచున్నాఁడు. ఎట్లున్న నీతఁడు హంపీవిజయనగరప్రాంతవాస్తవ్యుఁడు మాత్రము కాఁడనియు, నీతఁడు పైనుండివచ్చిన వాఁడగుటచేతను క్రొత్తవాఁడగుటచేతను రాజాస్థానప్రవేశమున నీతనిపరీక్షింప వలసివచ్చుటసమంజసముగనే యున్నది. దీనికి పెద్దనార్యుఁడే పరీక్షకుఁడుగనుండెనని తెలియుటచేఁ బైయూహ మఱియు బలపడుచున్నది. అందుచే నీతఁడు కళింగదేశకవియను నభిప్రాయముఁ గూఢ వాఙ్మయచరిత్రకారులు గమనింపఁదగినవిషయము.

—: రాధామాధవకావ్యము :—

ఆంధ్రవాఙ్మయమున రాధామాధవుల పరస్పరప్రేమను వర్ణించు గ్రంథములలో నెల్ల నిదియే మొదటిది. దీనివెనుక కృష్ణదాసు రాధామాధవవిలాసము, ఎడవల్లి వేంకటపతి రాధామాధవసమాగమము, వెలిదండ్ల వేంకటపతిరాధామాధవసంవాదము, సముఖము వేంకటకృష్ణప్పనాయని రాధికాసాంత్వనము, ముద్దుపళని రాధికాసాంత్వనము, శ్రీగోపీనాథము వేంకటకవి రాధికాపరిణయము మున్నగునవి పెక్కులు గలవు. కాని వానికిని నీరాధామాధవమునకును గథావస్తుతత్త్వమునందే భేదముగలదు. రాధామాధవకవి రాధను, కేవల మాదిలక్ష్మియవతారముగను శ్రీమహావిష్ణువును మాధవునిగాను బ్రతిపాదించి యున్నాఁడు. ఇతరగ్రంథములయందు రాధ శ్రీకృష్ణునిమేనయత్త యైనట్లు శ్రీకృష్ణునియందు మరులుగొని యామె తనకన్నచిన్నవాఁడగుకృష్ణుని బ్రేమించెననియుఁ బ్రతిపాదింపఁబడి యున్నది. ఇట్టివానిచేఁ గాఁబోలు నధునాతనకవులకు 'మేనత్తమే నత్తఁ'గానని శ్లేషించుటకు సందు దొరకినది. దేవీభాగవతమునను, బ్రహ్మవైవర్తపురాణమున రాధపరాశక్తిరూప మని రాధ

మహామహిమోత్కృష్టత విశేషముగా వర్ణింపఁబడినది. రాధామాధవకవి కిదియే యాధారమైనను నాతఁడు కొన్ని మార్పులు కావించి, యుత్తమోత్తమముగ రాధామాధవపాత్రపోషణము గావించి, భక్తిశృంగారరస బంధుర మగు ప్రబంధముగ రచియించి ధన్యుఁ డైనాఁడు.

—: కవితా వైశద్యము :—

హీరరాజప్రణీత మగు మునిపలుకను విమర్శాదర్శమున రాధామాధవకవి ప్రతిభయుఁ గవితావైదుష్యమును బూర్ణముగఁ బ్రతిబింబించుచున్నవి. రాధామాధవకవికిఁ బ్రకృతగ్రంథము ననుసరించిచూడ శ్రీనాథునికవితయందు మక్కువ పెక్కువగాఁ గానఁబడుచున్నది.

'డెందమునకును వాక్కున కందరాని యానందము, 'త్రిజగతీవిజయసిద్ధి' 'నిండారవిరిసిన పుండరీకశ్రేణి' 'తీఁగెనవ్వు' మొదలగుపదముల కుదిరిక యీతఁడు నైషధమును బలుమాఱు పఠించినట్లు తెలుపుచున్నవి. మఱియు నైషధమున దమయంతి దూతయైన హంసతో—

అనలసంబాధవాంఛ నా కగునయేని
అనలసంబంధవాంఛ నాకగునుజువ్వె

యని ప్రతినపలికినట్లే- రాధామాధవమున రాధ మధురవాణితో

కృష్ణవర్త్మాభిముఖతఁ దక్కించిరేని
కృష్ణవర్త్మాభిముఖతఁ దక్కింపఁగలరె.

అని చెప్పినది. మఱియుఁ జతుర్థాశ్వాసము స్వయంవరరాజవర్ణనము నైషధమునందలి రాజవర్ణనముఁ దలపించుచున్నది. అవతారికయందుఁ గవిస్తుతి సందర్భమున శ్రీనాథుని వేఱుగా స్తుతించుటచే నీకవికి శ్రీనాథుని యందుఁ గలగౌరవభావము వ్యక్తమగుచున్నది.

నన్నెచోడఁడు, బమ్మెరపోతన మొదలగుమహాకవుల పద్యములకుఁ బోలిక లిందుఁ గలవు—

'పీడకే చిటికినవ్రేలిపై నాలకుఁ గొండయెత్తినసముద్దండభుజుఁడు-'
4. ఆ. 61 అను సీసపద్యము, పూరించెన్ హరిపాంచజన్యము!-4.ఆ.31

అనుమత్తేభమును, పోతనామాత్యుని యాయాయిపదములతో మొదలి డిన పద్యములనుఁ దలఁపునకుఁ దెచ్చుచున్నవి.—'తీఁగెనవ్వు'- ఈపదము శ్రీనాథునిది. రాధామాధవకవి యనుకరించె నని క్రీడాభిరామపీఠిక తెలుపుచున్నది.

ఇందలి, చంద్రికావర్ణనము, చకోరవర్ణనము నతివిపులముగ రసవత్తరముగఁ గావింపఁబడినది. అయిన నింకు సమకాలికుల భావములు లేక పోలేవు.—(చ. ఆ. 196-200 పుటలు).

సీ. మొలకవెన్నెలచాలు గలసి వెచ్చెలులకు నూడిపగానిచ్చి యాడు నొకటి
గుజ్జువెన్నెల గ్రోచ్చుకొనితెచ్చి చుట్టాలఁ బిలిచి విందులువెట్టి మలయు నొకటి
తీఁగవెన్నెలతీఁగె దిగిచి వేఁటుమకలు చేసి వల్లభుకిచ్చి చెలఁగునొకటి
చిగురువెన్నెలఁ ద్రుంచి మగనికుత్తుక ద్రేఁచుఁ గూర్చొని గూర్చొని గునియు నొకటి
తే. లప్పవెన్నెలకుప్ప బాలలకుఁ జూపి, మేఁతవెట్టించి కెలఁకుల మెలఁగు నొకటి
కేలి చంద్రోదయోత్సవ శ్రీలఁబొదలెఁ, గోరికలు మిన్నుముట్టఁజకోరకములు-రాధా.

సీ. కొమరువెన్నెలమోసు నమలి ప్రాణేశ్వరు కొసఁగి యుఁపోవరించు నొకచకోరి
పక్వపువెన్నెలగుజ్జు బంతికగూర్లు నోలి వెచ్చెలులతో నొకచకోరి
పాలైన వెన్నెలతేట కెలకులి నోలలాడుచుతుండు నొకచకోరి
గట్టివెన్నెల చల్దిగాఁగట్టి వల్లభు నడురాజుకడకంపు నొకచకోరి
చేఁగవెన్నెల క్రొవ్వు భుజించి విందు, లొనరఁజేయును జుట్టాల కొకచకోరి
పండువెన్నెల పేసమేర్పఱచి పతికి, నుబ్బుగా నిచ్చు పేరువ నొకచకోరి.

పెదపాటి ఎఱ్ఱాప్రెగడ కుమారనైషధము.

రాధామాధవము తృతీయాశ్వాసము-62 పద్యము.

బలువగువారిపై శరము బాణముపై నరదంబు తేరిపై
విలు విశిఖాసనంబుపయి వీరభటాళియు నొప్పచిత్రభం
గుల నిజజూటుదేశమున గ్రుమ్మరు కాటపురాసురేంద్రులన్
గెలిచిన రౌద్రధర్మ్య నినుఁ గీర్తనసేయుదు నంబికాధవా!

రంగనాథుని—

అదలనితేరు తేరునకు నాదరువై తగువిల్లు వింటికిం
గుదురగు నారి నారిపయిఁ గూర్చ్యశరంబు శరంబు బొడ్డునం
బొదలిన యంత యంతముఖముల్ నిజవాసములైన గుట్టముల్
చెదరక నీకు నెట్టిపని సేయునయా! గిరిజాధినాయకా!

అనుపద్యముతోఁ బోలికఁగలిగియున్నది.

రాధామాధవకవి మహావిష్ణుభక్తుఁ డైనను శివపారమ్యముఁ బొటించిన యద్వైతి-నిష్ఠాపరుఁడు-భక్తితత్పరుఁడై, సరసహృదయంగమంబుగ నీరాధామాధవకావ్యమును రచియించి నాఁడు. ఈతనిభక్తి ప్రకటించుఘట్టము లీగ్రంథమునఁ బెక్కులుగలవు. ఒక్క యుదాహరము-పరిహాసమునకైనఁ దనయిష్టదైవముఁ గూర్చి పలుకునప్పు డాద్వైవోత్కృష్టతయే మనకు గోచరించునట్లు వ్రాసియున్నాఁడు. రాధతండ్రి యగుసహస్రగోపుఁడు తనకూఁతు శ్రీకృష్ణునకు నిచ్చెద నని నిండుసభలోఁ గృష్ణునిఁ బ్రశంసించునపు డని రాధ యన్న భద్రకుఁ డనువాఁడు (భాగవతమున రుక్మిణీకల్యాణము రుక్మివంటివాఁడు) శ్రీకృష్ణునిఁగూర్చి పరిహాసము లాడుచున్నట్లు చెప్పియున్నాఁడు.

సీ. "పల్లెఁబోయిన మాటలెల్లను బదరించి తేనెలఁపుట్టించు తెఱఁగు గఱచి
మోసత్రోఁపుదనాన మురియుచుఁ దనయిచ్చ మెఱవడిపై గోళ్లుమీటుకొనుచు
నేర్పరియై యుబ్బి నింగిముట్టుచుఁ బెంపు దీపింప మెఱసి ప్రతిజ్ఞలాడి
రాచరిక్కమునఁ గొంత రవ్వైన,మార్లేక బలిమియు వెడమాయఁ గలికితనముఁ
జూపి బ్రమయించు కృష్ణునిఁజూచి—

ఇంక శ్రీమహావిష్ణువు దశావతారములను రాధామాధవకవిసూచించినాఁడు.

శృంగారభక్తిమయకావ్యములలోఁ జేరిన యీరాధామాధవము చైతన్యమతప్రచారమునకుఁ దరువాత రచింపఁబడినట్లు తోఁచుచున్నది. ఇట్టికావ్యమునకుఁ బ్రమురణభాగ్యముఁ గలిగించిన శ్రీకపిలేశ్వరపురాధినేతలను మఱిమొకతూరి ప్రశంసించుచు నింకను నిట్టిరసవత్ప్రబంధములు ప్రకటించి యాంధ్రభారతీసమారాధకులయ్యెదరుగాకని విమర్శకవిజ్ఞప్తి.

శ్రీకృష్ణదేవరాయలకాలమున దండనాథుఁడై ప్రఖ్యాతిఁ జెందిన పెమ్మసాని తిమ్మానాయని యాస్థానమునన్న ముడిదుండు వేంకటరమణకవి రాధామాధవము సంస్కృతమున రచియించినట్లు తనకళాధరోపాఖ్యానమునఁ గలదు. రాధామాధవకవియును నీతఁడును సమకాలికులు-

ఒకవేళ నీతఁడు రాధామాధవకవిరసవత్కావ్యమును జూచి యానందించి సంస్కృతీకరించె నేమో? రాధామాధవమునకు మాతృక యగు జయదేవకవి గ్రంథమును గూర్చి పరిశోధన యింకను మిగిలియున్నది.

గ్రంథప్రణాళిక - రాధామాధవకవిం గూర్చి-

1. బ్రహ్మశ్రీ మదరాసు విశ్వవిద్యాలయాంధ్రభాషోపన్యాసము
   శ్రీ. మా. రామకృష్ణకవి ఎమ్. ఏ. గారు, 1921.
2. ,, ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారనివేదిక- 1926.
3. ,, భారతి- చింతలపూఁడి రాధామాధవకవి వ్యాసము.
4. ,, విష్ణుమాయావిలాసపీఠిక- 1934.
5. ,, మునిపలుకు- రాధామాధవపీఠిక- 1936.

కీ. శే. వావిలికొలను సుబ్బరావుపంతులుగారు.

జననము ది 23 జనవరి 1863, మరణము ది 1 ఆగష్టు 1936.

వావిలికొలను సుబ్బరావుపంతులుగారు సుప్రసిద్ధులు. ఆబాలవృద్ధము నాంధ్రలోకము వీరినెఱుఁగును. ఆర్యకథావళులు సులభవ్యాకరణములుమూలమున బాలురకును వాల్మీకిరామాయణము భగవద్గీతలు మున్నగువానిమూలమున వృద్ధలోకమునకును బరిచయులు. నిక్కమైన భాషాభిమాని. మతవాదములలోఁ జారిత్రికవాదములలో నెగుడుదిగుడులు వీరివాదములలోఁ గనఁబడుచున్నను భాషావాదమున నిరర్గళపాండిత్యమును దిరుగులేని మాటలును గ్రంథస్థములైపోయినవి. గ్రామ్యగ్రాంథికవివాదములలో వీరు గ్రాంథికపక్షమునఁ జేసిన యుపన్యాసములు భాష కాధారములు. ఊఁదినఁ బడిపోవునట్టి దుర్బలులయ్యు నెంతెంతటి పండితులైనను పాండిత్యబలమున యుక్తుల నుక్తుల బడఁగొట్టుచుండిరి. లోకములోఁ బండితులుఁ గవులును లేకపోలేదు గాని యేపండితుఁడు నే

---

* రాధామాధవనామక కవిరచియించిన రాధామాధవము వేఱుఁగ నింకొకటియున్నది. మనయెల్లయ్యకు రాధామాధవబిరుదముమాత్రమే. రాధామాధవుఁ డనుకవిది రాధామాధవము వేఱుఁగఁగలదు. దానిని సంగ్రహించుచున్నారము.   ప. అ.

కవియుఁ దాను బ్రదికియుండఁగాఁ దన గ్రంథమును ద్వితీయముద్రణమునకుఁ దెచ్చినవాఁడు లేఁడు. ఈయన తనచేతితో బ్రహ్మాండమైన శ్రీమద్వాల్మీకిరామాయణమును మనకన్నులయెదుట నాంధ్రీకరించి దానిని 5-6 సారులు పునర్ముద్రణముచేసెనా రనిన వారిగ్రంథమునకును వారిశక్తికిని గలగౌరవము లోక మూహింపకపోదు. 1900 సంవత్సరప్రాంతమున నెల్లూరనే వీరు మృతినొందవలసినవారు. కాని యాంధ్రభాషయదృష్టమున, వారిచిరమిత్రులయిన కొత్తపల్లి వేంకటపద్మనాభశాస్త్రిగారును లంకలపల్లె వేంకటసుబ్బయ్యగారును వీరిని చెన్నపురికి రప్పించి యౌషధసేవచేయించిరి. తర్వాత వీరు తిరువల్లిక్కేణిహైస్కూలు తెనుఁగుపండితులైరి. కం. వీరేశలింగము పంతులుగారియుద్యోగానంతరమున ప్రెసిడెన్సీకాలేజిలోఁ బండితులైరి. శ్రీరామజయమందిరమున ననేకోద్గ్రంథములు ప్రకటించిరి. భక్తిసంజీవనిపత్రికను నడిపిరి. ఒంటిమిట్టకోదండరామస్వామిదేవాలయమును బునరుద్ధరించిరి. వీరు మాపరిషత్తునకు మొదటినుండియు గౌరవార్థపండితులు. పరిషత్తుపైఁ జాలనభిమానము గలవారు. వీరు కడపట విశిష్టాద్వైతమతబోధకులై పలువురుశిష్యులకు బోధించి తరణోపాయముచూపి తాముతరించిరి. వీరిశాంతమే వీరియాత్మకు శాంతిఁ గలిగించినది. వీరుకాలధర్మము నొందునప్పటికి వీరికి 73 సం॥ లు.

— జనవాణి —

ఇది చెన్నపురమునుండి వెలువడు నాంధ్రదినపత్రిక. పేరుచేతనే యిది జనవాణి: దీనింగూర్చి ప్రసిద్ధాంధ్రపత్రికాధిపతులు జయవెట్టుచున్నారు. తెనుఁగుబీదల కన్నివిధముల ననుకూలించు పత్రిక. వ్యాపారులకుఁ జేయూఁత. లోకక్షేమమునకుఁ గంకణముకట్టుకొని స్వార్థమును గణింపని గొప్పగొప్ప సర్వాధికారులచే స్థాపింపఁబడిన చవుకపత్రిక. దీనిం జదివిన వెఱ్ఱిలోకమును మాటలచే లోఁగదీసికొను దాంభికుల నిరర్థకప్రయత్నములు తెలియవచ్చును. ఎవ్వరిపక్షమును వారు సమర్థించుకొనుటకై వారువారుచేయు నుపన్యాసములను యత్నములను జక్కగ

ఖండించుచు వాస్తవమును లోకమునకుఁ దెల్పుపత్రిక. ఇతరపత్రికలలో వలెనే యుండును విదేశరాజ్యవ్యాపారవిషయములు, యుద్ధవార్తలు లోకవృత్తములు నుండును. ముఖ్యముగా మాపరిషత్తు కోరినట్లు గ్రాంథికభాష నాదరించుచున్నది. ఇదియే ముఖ్యముగా జనులకుఁ గావలసినవాణి. ఈపత్రికాపోషకులు శ్రీమాపిఠాపురముమహారాజావారు, పత్రికాప్రకాశకులు ప్రసిద్ధభాషావేత్తలు తాపీ ధర్మారావునాయఁడు బి. ఏ. గారు.

విడిసంచిక రు 0-0-3 !! పౌరుషూరువారికి నెలకు రు 1 చందా. ఆఱునెలలకు రు 5-8-0. లోకోపకారమునకై వెలువడు పత్రికను లోకమే యభివృద్ధిచేసికొనుఁగాక. దానికై పరమేశ్వరుఁడు సాయపడి లోకము నభివృద్ధికిఁ దెచ్చుంగాక.

జనవాణికార్యాలయము చెన్నపురి వహాంటుకోడ్డు 2/16 గృహమున స్థాపింపఁబడినది. ప్రతిపట్టణమునను జిల్లరగాఁ బత్రికలు విక్రయింతురు.

సుపథము.

— సోంపల్లె కృష్ణమూర్తిగారు, అష్టావధాని, కొక్కంటి. —

క. మాకందము లేకవులకు
మాకందము లవియె వాగ్రమాకందములై
యీకందములగు, రమ్మను
మీ! కందము, మిత్ర! వాని మృదుమధురగతిః. ౧

క. లేనబలము నెదిరి బలమును
మనమునఁ దలపోసి, పలుకు మాటలఁ గార్యం
బును సార్థకపఱచెను స
జ్జనుఁడే జనుఁడెంచఁ; గానిజనుఁడు జనుఁడే.. ౨

క. విద్దెను నేరిచి మేలగు
బుద్ధికలిగి పెద్దవారి పోకడఁ గనుచున్
హద్దుగఁ బ్రదికెడువాఁడే,
తద్దయుఁ గీర్తినిఁ గాంచుఁ; దదితరుఁ డఘుఁడో. ౩

క. కోటికి మించిన కవు లిలఁ
బాటింపఁగ వెలసినం గృపామతి సువచో
ధాటి శమమ్మును గలిగిన
మేటియె కవివర్యుఁ డతఁడె మే లొందు నెటన్. ౪

క. వార్తాపత్త్రిక లెన్నియొ ?
వర్తించుట మేలెకాని, బహుభంగుల దు
ర్వర్తనము పక్షపాతము
గుర్తెఱిఁగిన నపుడె, మూలఁ గూలుట నిజమౌ. ౫

క. స్త్రీలు, స్వతంత్రతఁగని మిడి
మేలపుగతిఁ బతులఁ దెగడి. మిడుకుట మేలా ?
బాలావనలీలాసుఖ
హేలామతి భర్తృభక్తి నెసఁగుట పొసఁగున్. ౬

క. ధనమే ముఖ్యంబగు సా
ధన మిహపరములకటంచుఁ దద్‌జ్ఞుల సద్బో
ధనములఁ దెగటార్చిన, నిం
ధనములె గతియౌను; జీవధనమున కెల్లన్. ౭

క. ఒప్పని తప్పని తెలియక
చెప్పెడు మాటలను నమ్మి చేటగుపనులం
దప్పక సల్పిన నాఁడే,
చిప్పెఁడుగంజియును లేక చెడు నెవ్వాఁడున్. ౮

క. నవనీరదసన్నిభునకు
నవనీకన్యావిభునకు ననిమిషపరిష
న్నవనీయునీతికిఁ దా
నవనీహారాపహారనళినీపతికిన్. ౪౩

క. ధీరోదాత్తునకు జగ
ద్వీరోత్తంసునకు భవ్యదివ్యాకృతికిన్
వైరోచనకులమణికిన్
ఘోరోదక్షోభకరణచణబాణునకున్. ౪౪

క. హైమవతీసన్నుతశుభ
నామునకు నిశాటపాటనపటూహలసం
గ్రామునకగణేయగుణ
గ్రామునకభిరామునకును రఘురామునకున్. ౪౫

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనినరామాయణంబునకుం గథాక్ర
మం బెట్టి దనిన. ౪౬

—: సంగ్రహరామాయణము :—

క. శ్రీయుక్తుండుఁ దపస్స్వా
ధ్యాయరతుఁడు బ్రహ్మసుతుఁడు నగునారదు న
త్యాయత మగుహర్షమునం
బాయక వాల్మీకి యడిగె బాధురఫణితిన్. ౪౭

క. నారద యిపు డీజగతిన్
ధీరోదాత్తుఁడు మనోజ్ఞధీయుతుఁడు మహో
దారుఁడు నగువాఁ డెవ్వం
డారసి యెఱిఁగింపుమయ్య యట్టిమహాత్మున్. ౪౮

ఉ. ఎవ్వఁడు నిత్యసత్యపరుఁ డెవ్వఁడు నిర్మలధర్మవర్తనుం
డెవ్వఁ డవార్యశౌర్యధనుఁ డెవ్వఁడు సారవిచారశోభితుం
డెవ్వఁ డగణ్యపుణ్యనిధి యెవ్వఁడు తత్త్వమహత్త్వకోవిదుం
డవ్వరసద్గుణాభరణు నారసి నాకు నెఱుంగఁ జెప్పుమా. ౪౯

ధీరోదాత్తుఁడు జలధిగ
భీరుఁ డభీరుండు నన్యభీరువిముఖుఁడున్
వైరినృపభూరిమదసం
హారియు నగునాతఁ డెవ్వఁ డతనిఁ దెలుపుమా. ౧౦

ఎవ్వనికినుక యొకింతటు
నివ్వటిలినయంత వెఱచి నిఖిలామరులుం
జివ్వదొఱఁగి వడీ జణుఁగుదు
రవ్వీరోత్తంసు నెఱిఁగి యానతియీవే. ౧౧

అనిన విని నారదుం డవ్వల్మీకసంభవుం గనుంగొని యిట్లనియె.

మహాత్మ నీవుచెప్పిన
బహుగుణములు దలఁప దుర్లభములై యుండున్
మహి నైనను దాదృగ్గుణ
సహితుని నెఱిఁగింతు వినుము సంతసమెసఁగన్. ౧౩

రాముఁ డనుపేర జగదభి
రాముం డిక్ష్వాకువంశరత్నం బిపు డీ
భూమికి నవభూషణమై
శ్రీ మెఱయుచునుండు మౌనిశేఖర వింటే. ౧౪

అతనిశుభగుణము లలఫణి
పతియును వాచస్పతియును భాషాపతియు
న్నుతియింపలే రయిన నా
మతికొలఁది వచింతుఁ గొంత మౌనివతంసా. ౧౫

సీ. కరుణాసింధుఁడు సత్యసంధుఁడు జగత్కళ్యాణబంధుండు బం
ధురసౌజన్యుఁడు లోకమాన్యుఁడు గుణస్తోమైకధన్యుండు సా
గరగంభీరుఁడు మేరుధీరుఁడు శుభాకారుండు సంగ్రామదు
ర్ధరదోర్ధాముఁడు వైరిభీముఁడు నన న్రాముండు మించు న్మహిన్.
ఓమునికులచంద్రమ యా
రామునికళ రూపమును బరామర్శింపన్

సోమునిచందంబును నల
కామునియందంబు నెంతగల దనిపించున్.

సీ. శ్రీమనోహరుఁడు సుస్నిగ్ధముగ్ధాంభోజ ౫౭
పత్రాక్షుఁడు విశాలఫాలతలుఁడు
సమవిభక్తాంగుఁ డాజానుబాహుయుగుండు
బంధురపరిణద్ధకంధరుండు
విపులాంసుఁడు కవాటవిస్తృతోరస్కుఁడు
సింహవీక్షణుఁడు సుస్మితముఖుండు
గూఢజత్రుఁడు ధ్వజాంకుశశంఖచక్రాది
రేఖాంకితాంఘ్రిసరోరుహుండు
బింబరుచిరాధరుండు గంభీరనాభి
శోభితవలగ్నుఁ డిందీవరాభవర్ణుఁ
డంగజాకారుఁ డఖిలలోకాభిరాముఁ
డహహ దశరథరాముఁ డోయనఘచరిత. ౫౮

క. సద్రక్షణభరణసము
న్నిద్రకృపానిధి సమగ్రసిరి సకలసా
ముద్రికలక్షణలక్షిత
భద్రాకారుండు రామభద్రుఁడె తలఁపన్. ౫౯

క. ఏవంవిధగుణమహిమల
చే విలసిలు నగ్రతనయు శ్రీరఘురామున్
భావించిచూచి దశరథ
భూవిభుఁ డవనీభరంబుఁ బూన్పఁదలఁచినన్. ౬౦

సీ. అభిషేకసంభారవిభవ మంతయుఁ జూచి
కైక యోర్వఁగలేక కంటుపూని
మున్నె తావరము గైకొన్నది గావున
వరముగా రామవివాసనంబు

భరతాభిషేకంబుఁ బ్రార్థించె ధర్మపా
శనిబద్ధుఁ డై యలజనవిభుండు
కానకు నని చె నగ్రతనూజు శ్రీరాము
నాతండుఁ బితృవచఃప్రీతి వెలయఁ
జనియె శుభలక్షణుం డు లక్ష్మణుఁడు సుగుణ
జాత సీతయుఁ దోడ రా సాగి వనికిఁ
బురజనులు దశరథుండును బ్రోక్షిపఁ దుచుఁ
గొంతదూరంబు వెంట వెంటఁ గూడినను. ౭౧

క. శ్రీరాముఁడు నటఁ బౌరులఁ
జేకొని మరల్చి శృంగిబేరపురిఁ భా
గీరథితటమున నంతట
పారథిపీక్షాలిపి పాదసంచారములన్. ౭౨

క. చని యచ్చట గుహునిం గనుఁ
గొని చెల్మి ఘటిల్లఁజేసి గుహసహితుండై
జనకజయు లక్ష్మణుఁడుఁ దోఁ
జను దేరఁగ గంగదాఁటి సముచితగతులన్. ౭౩

గీ. కాననంబులు నదులు నెన్నేని గడచి
చని భరద్వాజమౌనీంద్రు శాసనమునఁ
జిత్రకూటపర్వతమును జేరి యచట
వసతిసేసిరి ముగురు నింపొసఁగుచుండ. ౭౪

గీ. చిత్రకూటాద్రి రాముఁడు చేరినంతఁ
బుత్రశోకాతురుం డయి పొగిలి పొగిలి
దశరథమహీధవుఁడు కాలధర్మమొందెఁ
బ్రేమ వేమఱు హారామ రామ యనుచు. ౭౫

క. అంత వసిష్ఠప్రముఖులు
మంతనము సెలంగ భరతు మహిమండలికిం
గాంతునిఁ జేయఁగవలె నని
చింతించుచు భరతుఁ బిలిచి చెప్ప నతండున్. ౭౬

ఉ. కన్నుల బాష్పవారి దొలఁకం గలఁకన్మతివారిఁ బల్కె నా
యన్న రఘూద్వహుం డడవికై చని కొండలమీఁద నుండ నే
నున్నతభద్రపీఠమున నున్న జను ల్ననుఁ జూచి నవ్వరే
యెన్నఁగ నాసనంబునకు నెక్కసకం బిది యెల్లరాజ్యముల్. ౬౭

సీ. అని పల్కి చిత్రకూటాద్రికిఁ జని రాముఁ
గని బాష్పములు నేలఁ జినుక మ్రొక్కి
ధర్మజ్ఞ నీవ యీధరణి యంతయు నేలు
రాజవై క్రమ్మఱ రమ్మటన్నఁ
దాశరథ్యాదేశంబుచేత సామ్రాజ్యంబుఁ
బూన నొల్లక మనంబున ముదంబు
దనర రాజ్యన్యాసమునకుఁ బాదుక లిచ్చి
భరతుని మగుడఁగఁ బంపె నతఁడు

నగ్రజునిమాట జవదాఁట కల్ల వేగ
నరిగి రామాగమనకాంక్ష నాత్మనగర
మునకుఁ జనక నందిగ్రామముననె యుండి
ధరణిఁ బాలించె ఘనధర్మసరణి వెలయ. ౬౮

క. అంతట శ్రీరాముఁడు నీ
చెంతకుఁ బురజనులు వచ్చి చేరుదు రనుచుం
జింతించి తానుఁ దమ్ముఁడుఁ
గాంతయునుం గూడి దండకంబున కరిగెన్. ౬౯

సీ. అరిగి దండకమున కాదండ సాధిత
సాధువిరోధి విరాధుఁ ద్రుంచి
శరభంగముని సుతీక్ష్ణమహర్షి దర్శించి
సజ్జనవినుత సౌశస్త్యుఁ డైన
యుల యగస్త్యుని నగస్త్యభ్రాతఁ గనుఁగొని
యయ్యగస్త్యుని వచనానుమతిని
నైంద్రశరాసనం బక్షయబాణతూ
ణీరముల్ ఖడ్గంబు నెమ్మిఁ జెంది

సకలమానులు నచట రాక్షసవధంబు
కొలఁది ప్రార్థింప వారికిఁ గుతుక మొసఁగఁ
బ్రతిన గావించి తమ్ముఁడు సతియుఁ గూడి
మెలఁగుచుండఁగఁ దద్వనస్థలి వసించు.

గీ. శూర్పణఖ కామరూపంబు చొప్పడంగ ౭౦
మిగులఁ జక్కని మగువ యై తగులువొందు
నాసఁ జనుదేర మఱి దానినాసఁ గోసి
బోసిఁ జేసె విరూప తా గాసిపడఁగ. ౭౧

సీ. శూర్పణఖావాక్యచోదితులై జన
స్థాననివాసు లౌ సకలరాక్ష
సులు గూడి వెంట రాఁ జలమొప్ప ఖరదూష
ణత్రిశిరస్కులు ధాత్రి యదరఁ
బఱతేర వారలఁ బదునాల్గువేల నా
లంబులో బాణజాలంబుచేతఁ
జక్కాడె నెందును దిక్కఱి పాఱంగ
దేవత ల్తనబాహుతేజమునకు
మనమునందు మెచ్చి వినువీథి ఘనపుష్ప
వృష్టి గురిసి రాత్మ దృష్టి మెఱయ
నచటి మాను లెల్ల నాశీర్వదించిరి
వేనవేలు నుతులు వెలయ నంత. ౭౨

సీ. జ్ఞాతివధం బెల్ల దూతముఖంబుచే
విని రావణుఁడు క్రోధవివశుఁ డగుచుఁ
దనకు సహాయు డై చనుదేర మారీచుఁ
బ్రార్థించి వాఁడు నెయ్యంబు బెరయ
వల దన్న వినక కేవలమత్సరంబునఁ
దత్సహాయుండయి దాశరథుల
మాయామృగాకృతి మారీచుఁ డెడగల్గ
నెలయించుకొని పోవ నెడరు వేచి

యార్య రాముని భార్యం జౌర్యంబుచేత
నపహరించి జవంబున నడ్డగించు
గృధ్రరాజంబు నుద్ధతి గీటడంచి
కొనక సురావళి దలంక లంక కరిగె. ౭౩

క. రావణుఁడు సీతఁ గైకొని
పోవుట ఖరప్రాణ మసల భూధరము బలెం
ద్రోపంబడిన జటాయువు
చెవిని శ్రీరాముఁ డంత జూతాకులుఁ డై. ౭౪

చ. దయ వెలయంగ జటాయువుకు ధర్మగతిం బ్రగఁ బారలౌకిక
క్రియ లొనరించి సీతఁ బరికించుచుఁ ద్రోవకు నడ్డమై మహా
ప్రియుఁ బలెఁ జూడఁగా వికృతదేహు మదాంధుఁ గబంధుఁ ద్రుంచి వే
ప్రియమున స్నానపూతకబరిం శబరిం గని పూజ లందుచున్. ౭౫

క. చని పంపాతీరంబున
హనుమంతుని గూడి యతని యనుమతి సుగ్రీ
వునిఁ జేరి యతనితో హిత
మునకొని సీతాపహారమును నెఱిఁగించెన్. ౭౬

క. సకలము విని సుగ్రీవుఁడు
నకలంకత నగ్నిసాక్షి యగుసఖ్యంబుం
బ్రకటించి రామునితోఁ గొం
కక మఱి యవ్వాలివైరకథయుం దెలిపెన్. ౭౭

క. తెలిపిన విని శ్రీరాముఁడు
వల దింక భయంబు నీకు వాలిఁ దునిమెదన్
నిలిపెద నిన్నని గట్టిగఁ
బలికె న్సుగ్రీవుఁ జూచి ప్రతిన చెలంగన్. ౭౮

గీ. ప్రతిన గావించి యంతటఁ బ్రత్యయంబు
కొఱకు రవినందనుఁడు మహాగిరియుఁ బోని
దుందుభికళేబరముఁ జూపఁ గందుకంబు
బలెఁ బదాంగుష్ఠమున దానిఁ బాఱఁజిమ్మె. ౭౯

ఉ. వెండియు సప్తతాళములు వేఱ కపీంద్రుఁడు చూపి వీని నొం
డొండ గుఱించి యేయు మన నొక్క శరంబున నేసె నన్నిటిం
జండకరాన్వవాయమణిసాయక మవ్వలఁ దూఱి భూమియుం
గొండలుఁ గుండలిస్థలము గ్రుచ్చి వియచ్చరు లిచ్చ మెచ్చఁగన్.

క. ఆసుగ్రీవుఁడు నంతటఁ
గౌసల్యాసుతుని బలిమికలిమి కలరి వి
శ్వాసమున రాముఁ గూడి వి
భాసిలఁ గిష్కింధ కరిగి పటుదర్పమునన్. ౮౧

సీ. వాలి యుండెడు గుహాద్వారంబునం దుండి
 పృథుతరగర్జాభిభీషణముగ
సరభసంబుగ భుజాస్ఫాలనం బొనరించెఁ
 దద్భుజాస్ఫాలనాదమునఁ గనలి
తారహారోజ్జ్వలస్తనభార యాతార
 నోడఁబడ నీఁ జేసి వెడలి వచ్చి
యట నిల్చెఁ గపిరాజు నంతట రాముఁడు
 కోలనొక్కట వానిఁ గూలనేసి
యతనిరాజ్యంబునకుఁ గర్త యగుచునుండఁ
గరుణ సుగ్రీవుఁ బట్టంబుఁ గట్టె నపుడు
గుభులు గుభులున దేవదుందుభులు మొరసెఁ
బుష్పవృష్టులు గురిసె నద్భుతముగాఁగ. ౮౨

క. సుగ్రీవుఁడు శ్రీరామున
నుగ్రహమున నుగ్రశాసనుండును గపియూ
థాగ్రణియు నగుచు ధర నిర
వగ్రహ మగు రాజ్యవైభవంబునఁ జెలఁగెన్. ౮౩

వ. అంత. ౮౪

తే. ఇనతనూజుండు సీతఁ గనుఁగొనఁగఁ దలఁచి
విపులబలు లగుకపుల వేర్వేఱఁ బిలిచి
నాలుదిక్కుల కనిచె మన్ననలు చేసి
వెనకఁ గడఁగిరి వారు వేవేలగతుల. ౮౫

యార్య రాముని భార్యఁ జౌర్యంబుచేత
నపహరించి జవంబున నడఁగించు
గృధ్రరాజంబు నుద్ధతి గీటడంచి
కొంకక సురావళి దలంక లంక కరిగె. ౨౩

క. రావణుఁడు సీతఁ గైకొని
పోవుట పరప్రాణ మడల భూధరము బలెం
ద్రోవంబడిన జటాయువు
చేవిని శ్రీరాముఁ డంత జింతాకులుఁ డై. ౨౪

చ. దయ వెలయన్ జటాయునకు ధర్మగతు ల్దగఁ బారలౌకిక
క్రియ లొనరించి సీతఁ బరికించుచుఁ ద్రోవకు నడ్డమై మహా
ద్రియుఁ బలెఁ జూడఁగా వికృతదేహు మదాంధుఁ గబంధుఁ ద్రుంచి వే
ప్రియమున స్నానపూతకబరిన్ శబరిం గని పూజ లందుచున్. ౨౫

క. చని పంపాతీరంబున
హనుమంతుని గూడి యతని యనుమతి సుగ్రీ
వునిఁ జేరి యతనితోఁ జత
మునుకొని సీతాపహారమును నెఱిఁగించెన్. ౨౬

క. సకలము విని సుగ్రీవుఁడు
నకలంకత నగ్నిసాక్షి యగుసఖ్యంబుం
బ్రకటించి రామునితోఁ గొం
కక మఱి యవ్వాలివైరకథయుం దెలిపెన్. ౨౭

క. తెలిపిన విని శ్రీరాముఁడు
వల దింక భయంబు నీకు వాలిఁ దునిమెదన్
నిలిపెద నిన్నని గట్టిగఁ
బలికె న్సుగ్రీవుఁ జూచి ప్రతినచెలంగన్. ౨౮

గీ. ప్రతిన గావించి యంతటఁ బ్రత్యయంబు
కొఱకు రవినందనుఁడు మహాగిరియుఁ బోని
దుందుభికళేబరముఁ జూపఁ గందుకంబు
బలెఁ బదాంగుష్ఠమున దానిఁ బాఱఁజిమ్మె. ౨౯

ఉ. వెండియు సప్తతాళములు వేఱె కపీంద్రుఁడు చూపి వీని నొం
డొండ గుఱించి యేయు మన నొక్క శరంబున నేసె నన్నిటిం
చండకరాన్వవాయమణిసాయక మవ్వలఁ దూఱి భూమియుం
గొండలుఁ గుండలిస్థలము గ్రుచ్చి వియచ్చరు లిచ్చ మెచ్చఁగన్.

క. ఆసుగ్రీవుఁడు నంతటఁ
గౌసల్యాసుతుని బలిమికలిమి కలరి వి
శ్వాసమున రాముఁ గూడి వి
భాసిలఁ గిష్కింధ కరిగి పటుదర్పమునన్. ౮౧

సీ. వాలి యుండెడు గుహాద్వారంబునందుండి
పృథుతరగర్జావిభీషణముగ
సరభసంబుగ భుజాస్ఫాలనం బొనరించెఁ
దద్భుజాస్ఫాలనాదమునఁ గవలి
తారహారోజ్జ్వలస్తనభార యాతార
నొడఁబడ నిలఁజేసి వెడలి వచ్చి
యట నిల్చెఁ గపిరాజు నంతట రాముఁడు
కోలనొక్కట వానిఁ గూలనేసి
యతనిరాజ్యంబునకుఁ గర్త యగుచునుండఁ
గరుణ సుగ్రీవుఁ బట్టంబుగట్టె నపుడు
గుభులు గుభులున దేవదుందుభులు మొరసెఁ
బుష్పవృష్టులు గురిసె నద్భుతముగాఁగ. ౮౨

క. సుగ్రీవుఁడు శ్రీరామున
నుగ్రహమున నుగ్రశాసనుండును గపియూ
థాగ్రణియు నగుచు ధర నిర
వగ్రహ మగు రాజ్యవైభవంబునఁ జెలఁగెన్. ౮౩

వ. అంత. ౮౪

గీ. ఇనతనూజుండు సీతఁ గన్గొనఁగఁ దలఁచి
విపులబలు లగుకపుల వేర్వేఱఁ బిలిచి
నాలుదిక్కుల కనిచె మన్ననలు చేసి
వెనకఁగడఁగిరి వారు వేవేలగతుల. ౮౫

సీ. అందులో హనుమంతుఁ డట సీతఁ గానక
సంపాతిమాటల జాడఁ దెలిసి
శతయోజనాయతజలరాశి లంఘించి
శంక యింతయు లేక లంక సొచ్చి
ఘనశోకమున నశోకవనిలోపల నున్న
యుర్వీతనయఁ గాంచి యూఱడించి
శ్రీరామముద్రిక చేనిచ్చి తోరణ
భంగంబు గావించి సంగరంబు
సలుపవచ్చిన రావణాసైన్యపతుల
మంత్రిపుత్రుల నక్షకుమారుఁ ద్రుంచి
పట్టువడి యంత బ్రహ్మాస్త్రబంధ మెడలఁ
జేసికొని రక్కసులనెల్లఁ జీరి మీఱి. ౮౬

శా. సీతన్ శోకకయుండునట్లుగ శిఖాజిహ్వాలవాలజ్వల
జ్జ్యోతిన్ లంక దహించి వార్ధి కరి గచ్ఛోఁ దొంకఁ జల్లార్చి ప్ర
స్ఫీతాహంకృతిఁ గ్రమ్మఱన్ రఘువరున్ సేవించి కంటి న్మహీ
జాతన్ స్వామి! యటన్న రాముఁకు మదిన్ సంతోషముప్పొంగఁగన్.

గీ. రవితనయుఁ గూడి వార్ధితీరమున కఱిగి
భీకరానగముల వార్ధి బెగడఁజేసి
సేతుబంధంబు గావించి సేతుసరణిఁ
గపులతోఁ గూడ జలరాశి గడచి నడచి. ౮౭

సీ. రణరంగమునయందు రావణుఁ ద్రుంచి క్ర
మ్మఱ సీతఁ జేకొని మది నొకింత
జననిందఁ బరిహరించఁ దలంచి సభలోనఁ
బరుషంబుగాఁ బల్క ధరణితనయ
తనయంతరంగంబు జను లెఱుంగుటకునై
యగ్నిలోపలఁ జొచ్చి యగ్గలంపుఁ
గాంతి వెల్వడియె లోకముచూడ నవ్వేళ
వేలుపుగమి పుష్పవృష్టి గురిసె

నగ్నివచనంబుచే నంత నతివిశుద్ధ
చరితఁగా జనకాత్మజ నరసి చూచి
హర్షితమనస్కుఁ డయ్యె, దేవర్షిగణము
మదిఁ బొదలెఁ జాల నారామమహిమఁ గాంచి. ౮౯

వ. అంత. ౯౦

సీ. రాముఁడు శుభముహూర్తమున విభీషణు
సాగరాదికతీర్థజలముచేత
నభిషిక్తుఁ జేసి లంకాధిరాజ్యమునకు
గట్టిగాఁ బట్టంబు గట్టి వేడ్క
నగ దీఱఁ గృతకృత్యుఁ డగుచుఁ గ్రమ్మఱ వాన
రులఁ బ్రాప్తసంజీవనులుగఁ జేసి
బంధులు గొల్వఁ బుష్పక మెక్కి వడి నయో
ధ్యకు నేఁగుచును భరద్వాజమౌని
యాశ్రమవనంబునకుఁ జని యచట భరతు
నంతికమునకు మును హనుమంతు ననిచి
భానుసూనుండుఁ దానుఁ బుష్పకము మీఁద
నెక్కి మిక్కిలి సంతసం బెసఁగుచుండ. ౯౧

క. సఖ్యము మెఱయఁగ వానర
ముఖ్యునితో శ్రవణసౌఖ్యములు సంధిలఁగా
నాఖ్యాయికల న్నారెకు
వ్యాఖ్యానము చేసికొనుచు నతిమోదమునన్. ౯౨

క. నందిగ్రామమునకుఁ జని
యందు జడలు విడిచి సీత యనుజన్ములు సొం
పొంద నయోధ్యానగరముఁ
జెంది మగుడ రాజ్యలీలచేఁ జెలువొందెన్. ౯3

చ. అనుజులు వేడ్క మీఱఁ దనయానతిమీఱక సేవసేయ భూ
జను లనురాగ మిం పెసఁగ సంతతమున్ జయవెట్టుచుండఁగా

జనకజతోడఁ గూడి యతిసౌఖ్యము లొందుచునుండె నిత్యశో
భనములు శోభిలంగ నిజబంధులు రంజిల రాజ్యలీలలన్. ౯౪

సీ. శ్రీధాన్యకటకమై చెన్నొందె నగరంబు
రాష్ట్రంబుసౌరాజ్యరమ్య మయ్యె
నయ మొప్పఁ బ్రజలెల్ల జయవెట్టసాగిరి
నెలమూఁడువానలు నింగి గురిసెఁ
బొదుఁగు లుబ్బంగఁ బా ల్విదికె గోగణములు
సస్యంబు లిలఁ బ్రశస్యంబు లయ్యె
బహువత్సరంబులు బ్రదికిరి జను లెందు
నిత్యోత్సవంబులు నెగడుచుండెఁ
దరుణు లందఱు నైదువతనము వెలయఁ
బతులు వారును నారోగ్యభాగ్యకలనఁ
బుత్రపౌత్రాభివృద్ధిని బొదలి రెపుడు
శ్రీరఘువరుండు రాజ్యంబు సేయునపుడు. ౯౫

గీ. మునికులశశాంక యింక రాముఁడు ధరిత్రిఁ
బదునొకొండువేలేండ్లు ప్రాభవము మెఱసి
గోసహస్రాది దానము ల్చేసి యంత
బ్రహ్మలోకంబునం దలరంగఁగలఁడు. ౯౬

క. ఈరామాయణకథ నె
వ్వారేనియు భక్తి వినిన వారికి నెపుడున్
దారసుతసారవిభవో
దారసుఖం బెసఁగుచుండు ధర్మోత్తరమై. ౯౭

సీ. విప్రుఁ డీకథ భక్తివెలయఁ బఠించిన
మహితవాగ్వైఖరి మహిమగాంచు
క్షత్రియుం డీయుపాఖ్యానంబుఁ జదివిన
వారిధివేష్టితమహీవలయ మేలు
వైశ్యుండు వేడ్క నీవస్తు వాకర్ణింప
బహుపుణ్యయుతపణ్యఫలము నడయు

శూద్రుఁ డీచరితంబు శ్రుతుల సోఁకఁగఁ జేయ
ధనధాన్యధన్యతఁ దనరుచుండుఁ
బలుకు లేటికి నెవ్వ రేతలంపుఁ దలంచి
రాతలంపు వారికి ఫలించు నక్షణంబ
భక్తపాలనఖేలనప్రవణ మనఁగ
నడచు రామాయణశ్రవణంబువలన. ౯౮

అని చెప్పిన విని నారద
ముని నవ్వాల్మీకి మోదమున శిష్యగణం
బును దానును బూజించె
స్వినుతించె సమంచితోక్తివిభవము వెలయన్. ౯౯

నారదుండు నమ్మహామునిచేత ననుజ్ఞాతుండై దివంబున కరిగె నంత నవ్వాల్మీకి వల్కలకలశంబులు గొంచు శిష్యుండు వెనువెంటఁ జనుదేర స్నానార్థంబు తమసానది కరిగి తత్తటంబున నిలిచి సంభ్రమంబున.

మిసమిస మెఱచుచు లోపల
నిసుకలు గనవచ్చుచుండ నింద్రమణివిభా
విసరముబలె నింపెసఁగెడు
ప్రసన్నసలిలంబు మనసు రంజిలఁజేయున్. ౧౦౧

అని శిష్యు భరద్వాజుం
గనుఁగొని యాతీర్థమహిమఁ గనుఁగొంటే స
జ్జనహృదయంబును బలెఁ గడు
వినిర్మలత మించెఁ జూడ వేడుక నించెన్. ౧౦౨

ఇది యకర్దమ మనుతీర్థ మిందు నేను
స్నాన మొనరించెద నటంచు మౌని యందుఁ
దాన మొనరించి యలభరద్వాజుఁ డొసఁగు
వల్కలంబులు దాల్చి పావనత మెఱయ. ౧౦౩

తత్తటంబున నిలిచి యచటఁ గొంతతడవు మధురఫలభక్షణలోల పక్షికోలాహలసంలక్షితంబు లగువృక్షవిశేషంబు లీక్షించుచు నుండె నా సమయంబున. ౧౦౪

సీ. కుఱుచగాఁ జుట్టిన కుఱుమాపు దట్టిపైఁ
గొడవలిలో దోఁటి కూడఁజెరివి
కొడిదిపూసలపేరు మెడ నంటఁగాఁ గట్టి
బిగి యెక్కఁ జెవిఁ బీలిబెండ్లు వెట్టి
కొంగయీఁకలు గొన్ని యంగుగాఁ దలఁ జుట్టి
సంకుబల్లడియంబు సందిట నిడి
గట్టి యల్లిక తట్ట బుట్టి చంక నమర్చి
సెలవిల్లు నమ్ములుఁ జేతఁ బట్టి
చిక్కముఱిగోల వలబిన జిగురుఁగండెఁ
బాదియును గొంచు బుఱుత రాఁ బాల నెమిలిఁ
గొఱుఁ గక్కెరఁ గల్లేటిఁ గారుకోడిఁ
గొక్కెరను బట్టుచును వచ్చె నొక్క యెఱుకు. ౧౦౫

వ. ఇట్లు చనుదెంచి జేగుఱుఁజిగిదేఱు నెఱ్ఱజేగుఱుగ్రుడ్డుల నీఱతాఱలు
వాఱఁ జూచుచు నచట. ౧౦౬

ఉ. ఒక్క మహీజశాఖపయి నొక్కట వేడుకఁ గూడి యుండి యొం
డొక్కటి ఱెక్క విప్పుకొని యొప్పుగఁ గప్పుచు నొయ్యఁ బల్కుచు
న్నక్కుల మేను గీఱుచును మోమును మోమును జేర్చి మిక్కిలి
న్మక్కువ నుండఁ గ్రౌంచమిథునంబుఁ గనుంగొని సంభ్రమంబునన్. ౧౦౭

సీ. నుదుటిపై నొకవ్రేలు గదియించి క్రౌంచము
ల్నిలుచుచో టిది యని తెలిసి తెలిసి
చంకబుట్టటు వెట్టి సారెకు బుఱుతనిఁ
జేరకు మని సన్న చేసి చేసి
కిఱుకిఱుక్కనకుండఁ గిఱుకుమెట్టులు విడ్చి
పాదదారి మెల్లనఁ బొంచి పొంచి
మండివ్రేయుచు మ్రాని దండ దండగ నిల్చి
సూటిగాఁ బలుమాఱుఁ జూచి చూచి
కుఱుచ తడవింట నొకమిట్టకోలఁ గూర్చి
నేర్పడర నూర్పడఁచి తెగనిండఁ దివిచి

కామమోహితమైన యాక్రౌంచయుగము
నందు నొక్కటి నేసెఁ బుళిందుఁ డపుడు. ౧౦౮

ఇట్టు లేయునప్పు డేమనఁగావచ్చు
మిట్టకోల బోరవట్టు దాఁకి
చెట్టుమీఁదినుండి చట్టుప ల్చెదర న
ప్పిట్ట పిట్టపిడుగు పృథివిఁ బడియె. ౧౦౯

పడి రోఁజుకొనుచు నెత్తురు
బుడబుడఁ గ్రక్కుచును బోరపొడవై యెగయూ
ర్పడరఁగఁ బొరలం దొడఁగె
న్నెడతెప్పం గన్ను గప్పి వేదన బలియన్. ౧౧౦

క్రౌంచము బోయచేతి బలుగాయపుకొప్పిని రొప్పనేత నా
క్రౌంచి గుటించి దానిఁ గని కంపము నొందుచుఁ గూయుకూఁతఁ ద
త్క్రౌంచయుగంబుఁ జూచి కలఁగంబడు పక్షిగణాబు మ్రోఁత యొ
క్కించుక సేపు ముంచుకొనియె న్నవి నెల్లెడలందు నత్తఱిన్. ౧౧౧

కిలకిలఁ గూయుచు నిలపై
జలజలఁ జట్టువలు రాల సారెఁ బొరలుచు
న్విలవిలఁ దన్నుకొనెడు నల
పులుఁగుం గని మౌని కరుణఁ బొగులుచుఁ బలికెన్. ౧౧౨

మంచితరుశాఖమీఁద స
మంచితగతిఁ గ్రౌంచిఁ గూడి మదనక్రీడ
న్మించిన క్రౌంచము నకటా
కొంచక యెల్లెసె బోయ కిలకిలఁ గూయన్. ౧౧౩

అని యవ్వాల్మీకిమునివరుం డాశబరుం గనుంగొని యిట్లనియె. ౧౧౪

అక్కట! నిషాద! రతిచే
మిక్కిలిఁ దమి నెనయు క్రౌంచమిథునములో నీ
వొక్కటిఁ బడవైచితి నీ
కెక్కడ నిలుకడ ఘటిల్ల దిఁక నెన్నఁటికిన్. ౧౧౫

క. అని తిట్టి మౌనిచంద్రుఁడు
మనమున విస్మయముఁ జెంది మాటికి నిటు బో
యను కిట్ట శ్లోక మయ్యె
న్వినుమని శిష్యునకుఁ జెప్పి వేమఱుఁ జదివెన్. ౧౧౬

వ. చదువ విని భరద్వాజుండును- "మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ
శ్శాశ్వతీ స్సమాః యత్క్రౌంచమిథునా దేక మవధీః కామమోహిత"
మ్మను శ్లోకం బేకసంథ గ్రహించి తదర్థం బూహించి. ౧౧౭

క. శోకమునఁ బలుకుపలుకే
శ్లోకంబై నిలిచె నిట్లు లోకోత్తరమై
శ్రీకరమై మృదుపదశో
భాకరమై చూడ నిట్టి యద్భుత మెందున్. ౧౧౮

మ. అని వాగ్వైఖరి మీఱ సారెకును హృద్యంబైన తత్పద్యము
బ్బునఁ గొండాడుచు శిష్యుఁ డంబుకలశంబుం గొంచు వెన్వెంటరాఁ
జని యమ్మౌని నిజాశ్రమస్థలిని శిష్యవ్రాతముం జూచి చె
ప్పిన నప్పద్యము వార లెల్ల విని యుద్భిన్నాద్భుతానందులై. ౧౧౯

క. ఇది విన్నమాత్రమున సొం
పొదవించుచు నున్నయది సముల్లసితరసా
భ్యుదయాస్పదమృదుపదసం
పద యిటు లుండంగవలదె బళిబళి యనుచున్. ౧౨౦

క. ఛందోనిబంధనము స్వ
చ్ఛంద ప్రసృతోక్తి సరణి సరసంబై సొం
పొందెడి వేదమునం బలె
సందర్భం బిది యమానుషము వివరింపన్. ౧౨౧

గీ. బోయఁ గనుఁగొని కోపంబు పొరయుచుండ
మాటలాడిన యంతన చాటుఫణితిఁ
బద్యమై నిల్చె నెంతటి చోద్య మరయ
ఋషులమహిమంబు లెవ్వార లెఱుఁగఁ గలరె. ౧౨౨

క. అని తిట్టి మౌనిచంద్రుఁడు
మనమున విస్మయముఁ జెంది మాటికి నిటు బో
యను తిట్ల శ్లోక మయ్యె
న్విను మని శిష్యునకుఁ జెప్పె వేమఱుఁ జదివెన్. ౧౧౬

వ. చదువ విని భరద్వాజుండును- "మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ
శ్శాశ్వతీ స్సమాః యత్క్రౌంచమిథునా దేక మవధీః కామమోహిత"
మ్మనుశ్లోకం బేకసంధన గ్రహించి తదర్థం బూహించి. ౧౧౭

క. శ్లోకమునఁ బలుకుపలు కే
శ్లోకం బై నిలిచె నిట్లు లోకోత్తరమై
శ్రీకరమై మృదుపదశో
భాకరమై చూడ మిట్టి యద్భుతమొందున్. ౧౧౮

మ. అని వాగ్వైఖరి మీఱ పాడెను హృద్యం బైన తత్పద్య ము
బ్బునఁ గొండాడుచు శిష్యుఁ డంబుకలశంబుం గొంచు వెన్వెంటరాఁ
జని యమ్మౌని నిజాశ్రమస్థలిని శిష్యవ్రాతముం జూచి చె
ప్పిన నప్పద్యము వార లెల్ల విని యుద్భిన్నాద్భుతానందులై. ౧౧౯

క. ఇది విన్నమాత్రమున సొం
పొదవించుచు నున్నయది సముల్లసితరసా
భ్యుదయాస్పదమృదుపదసం
పద యిటు లుండంగవలదె బళిబళి యనుచున్. ౧౨౦

క. ఛందోనిబంధనము స్వ
చ్ఛంద ప్రసృతోక్తి సరణి సరసం బై సొం
పొందెడి వేదమునం బలె
సందర్భం బిది యమానుషము వివరింపన్. ౧౨౧

గీ. బోయఁ గనుఁగొని కోపంబు వొరయుచుండ
మాటలాడిన యంతన చాటుఫణితిఁ
బద్య మై నిల్చె నెంతటి చోద్య మరయ
ఋషులమహిమంబు లెవ్వార లెఱుఁగఁ గలరె. ౧౨౨

క. అనుష్టుభశుభలక్షణ
మానందము సేయుచున్నయది మది నరయం
గా నింకఁ ముందు భూమిం
గానము శ్లోకంబు నవముగా నుదయించెన్. ౧౨౩

క. ఈనయ మిట్టిరసోదయ
మీనుడికారము తెలుంగు నిటమును పెచటం
గాన మసాధారణ మీ
మానిగ్రామణికవిత్వమహిమ దలంపన్. ౧౨౪

క. అని వేఱువేఱ శిష్యులు
వినుతింపఁగ మఱియు మఱియు వినుచుఁ బ్రమోదం
బొనరఁగ వాల్మీకి తపో
ధనుఁ డాశ్రమవని వసింపఁ దదవసరమునన్. ౧౨౫

గీ. నిగిడె నొకదివ్యతేజంబు గగనవీథి
నది గనుంగొని జనులెల్ల నచ్చెరంబు
నంద నందంద యాతేజ మల్లనల్ల
నల్లవాల్మీకివనముచాయనె డిగంగ. ౧౨౬

క. ముని సంఘమెల్లఁ గనుఁగొని
ఘనతరశృంగములతోడఁ గననొప్పుచు నా
కనకగిరి యరుగుదెంచెనొ
యని వేమఱుఁ బల్కుచుండ నంతటిలోనన్. ౧౨౭

సీ. జగదండములు సృజించంగ మాదిరిగొన్న
నలువున మణికమండలువుదాల్చి
శ్రుతిలతాతతులు నిల్చునుపఘ్నయష్టియు
బలెఁ గేల దండంబు పరిఢవిల్ల
వనజసంభవుఁ డోట వనజతంతువులె మైఁ
దాల్చెనా వెలిజన్నిదములు వైచి
మెపుకు జ్యోతిశ్చక్ర మిట్లు ద్రిప్పెను నను
రీతి నక్షసరంబుఁ ద్రిప్పుకొనుచు

—దేవమనుష్యతిర్యగ్గౌరవగతులు.—

క. సురనరగతి కచటతపల్
తిరమగులఘుదీర్ఘ యుక్తిఁ దిర్యగ్గతు లా
యరలవ లనునాసికలుఁ
సరవిఁ గౌరవగతు లగు శషసహాళక్షల్. ౩౭

క. ఈబాగక్షరములలో
వా బలుములఁ బోక గౌరవగతులు తిర్య
క్ప్రాబల్యగతులు విడుతురు
క్లీబంబుల నిడరు మొదలఁ గీశాధీశా. ౩౮

—మాతృకార్చనక్రమము.—

శా. ఆద్యార్యోక్తుల మాతృకార్చనలు చేయంబూనకే నూరకే
పద్యం బైనఁ బ్రబంధ మైన నొనగూర్పం జూచు నానాయకుం
డుద్యత్కీర్తులఁ జెందనేరఁ డిలఁ గావ్యందు న్మహోత్సాహుఁ డై
హృద్యశ్రీఁ గనఁ దాన్నిమిత్తమునకై యీమాతృకార్చ ల్వలెన్. ౩౯

వ. అది యె ట్లనిన. ౪౦

గీ. స్నాన మొనరించి ధౌతవస్త్రములు గట్టి
నాయకిసమేతుఁ డై కవినాయకుండు
ప్రార్చనోచితగృహములోపలికి వచ్చి
తాను సుముహూర్తమున సుఖాసీనుఁ డగుచు. ౪౧

గీ. అర్చకుఁడై చతుస్త్రింశదంబుజాత
ఘనదళంబులఁ గాదు తెల్లను లిఖించి
యలరఁ బదునాల్గుకొలుచ కేకులస్వరములు
గర్ణికను దదంతార్ణయుగంబు వ్రాసి. ౪౨

సీ. అద్వయి పాళియు నాసన మిద్వయి
కనుఁగవ యుద్వయి కర్ణయుగళి
ఋద్వయి ముక్కుఁగ్రోళ్లు ఌద్వయి చెక్కు లే
చ్చులు రదనోష్ఠముల్ పొలుపుమీఱు

బొట్లు జిహ్వామూలములు విసర్జనీయలు
కంధర యుఁ గచవర్గములు రెండు
భుజములు టతవర్గములు రెండుపదములు
పఫలు కుక్షిద్వయి బత్రయంబు
వెన్ను నాభియు హృదయంబు వేఱువేఱ
యాను లేదును ధాతువుల్ హము సహిర
మట క్షకారంబు క్రోధంబు నైనమూర్తి
సరణిగల నిన్నుఁ దలఁచెద శారదాంబ. ౪౩

వ. అని మూర్తిధ్యానంబు చేసి. ౪౪

సీ. కలువలు గంధముల్ తెలిపట్టు ముత్యముల్
ద్విజాదేవకులమాతృకలకు
సంపెగల్ కస్తూరి చంద్రకావులు మణుల్
మహీపాలవరకులమాతృకలకు
బొండుమల్లెలుఁ గప్రమును బచ్చచేలలు
మరకతా ల్విట్కులమాతృకలకు
మొల్లలు నగలురు నల్లకోకలు నీల
జాల మంఘ్రిజకులమాతృకలకు
భక్తిమీఱఁగ నిట్లు లేర్పఱిచి పెట్టి
యానవా లాజ్యముల్ తేనె యాసవంబు
మఱి సమర్పించి యాయాయిమాతృకలకుఁ
గృతుల వర్ణోచితగతుల నిడఁగఁ దగును. ౪౫

—నక్షత్రశోధనకుషోడశచక్రము.—

సీ. నిడుదగీ తైల్లదుగా నిడి యడ్డుగీతైలను
సమకూర్చు షోడశచక్రమునను
శశివహ్నిశివసవస్వశరదీనదశారి
కరినృపమనుబాణగిరిదినత్ర
యోదశగృహములనైదుపదు ల్వర్ణ
ములు వ్రాసి మును సిద్ధములును సాధ్య

ములు సుసిద్ధము లరుల్ నలుదిక్కులను చౌక
ములు చేసి వేర్వేఱ నెలవు లరసి
సిద్ధసాధ్యసుసిద్ధారిచిహ్న లన్ని
చౌకములఁ గల్గు నని చూచి సరవితోడఁ
దెలిసి పతివర్ణమునుండి ఫలము గనుచు
పేరిలో నున్న రిపులిపుల్ విడువవలయు. ౪౬

సీ. సిద్ధంబులో నున్న సిద్ధసాధ్యసుసిద్ధ
ములు లెస్స యరిరిపు ల్గలిమి చెఱచు
సాధ్యంబులో సిద్ధసాధ్యసుసిద్ధంబు
లలరించు నం దరు ల్గులము చెఱచు
నలసుసిద్ధమునందుఁ గలసిద్ధసాధ్యసు
సిద్ధము ల్మే లరు ల్చెఱచు హితుల
నరియుందు సిద్ధసాధ్యములు శ్రీసుతహాని
తత్సుసిద్ధారులు తనకు హాని
కనుక నీపదాక్షిండ్లలోఁ గలుగులిపుల
యం దరు ల్గాని సంపత్త్రాత్మరములు
కృతిముఖంబున నిల్పనయతఁడు సుకవి
వనధిగంభీర యోగంధవహకుమార. ౪౭

— గురులఘుసంజ్ఞ, గణసంజ్ఞలు. —

సీ. జడ్డ సున్నలు వ్రాల నిడ్డవి దీర్ఘముల్
గురువులు లఘువు లగును గడమవి
మఱి యష్టగణములౌ మయరసతజభన
లవి త్రిగురుల త్రిలఘువుల మనలు
లలి నాదిమధ్యాంతలఘులైన యరత ల
ప్పట్లను గురువౌన భజస లగును
నలలవగ గనవనహాసలానవసహా
భలభ గురుతలతగురురలరగ

మలఘు లివి భమనాల్గుఁ జంద్రులు నలవగ
నలభరతషట్క మింద్రులు నహా లినుండు
హావలు గురులఘు లఘుగురు లౌను లలము
గగము లఘుయుగ గురుయుగ మగును హానము. ౮౮

. శివుని త్రినేత్రము లందు
ధ్రువమైన గురుత్రయంబు దగ మగణము దా
వివరన యరసతజభనము
లవి మొదవె నిన్ని గూడి యష్టగణంబుల్. ౮౯

. పతిఫలగ్రహములు భములు రాసులు ను వ
ర్ణములు గోత్రములు స్వరములు యోను
లును రసములు గణములును వంశములు నెన్న
గణము లెనిమిదిటికిని గలవు తెలియ. ౯౦

సమాలిక. పతులు భూతకళశముల్ ఫలములు జయకీర్తి
భయలమైశ్వర్యరుక్పటుశుభములు
గ్రహములు బుధశశిత్వష్టాజార్కి గురురవీం
దులు తార లింద్రాంబ్వనలమరుద్గ
రూత్తకేందులు రాసు లౌనర వృశ్చికధను
రజతులాకర్కి సింహాబుషభములు
వన్నెలు హరిద్రధవరశినీలశ్యామ
రక్తశుభములు గోత్రములు కాశ్య
పాఖ్యసంయమి గౌతమాంగిరకౌశిక

* * * * *

ధేను భోగీంద్రులు తెలియంగ రసములు
ఘనరౌద్ర కరుణ శృంగార భీతి
శాంతాఖ్యవీరహాస్యములు గణంబులు
దానవమానవదైత్యదేవ
దైవతమానవదైవతములు మఱియు
రవతజభములకుఁ గ్రమమున నగు

తములు విప్రులు రజల్ ధరణీశ్వరులు విట్టు
లము భగణము మగణము సదజము
నగణ మంత్యజ మని నప్పించి కృత్యాది
నిడుగణములకును గృతిపుపేరి
తారకును బొంకు గూర్పంగఁ దగుదు సుకవి
నగణముచ కిది యేమి యనంగ వలదు
మంచి దని కృతి నగణసంకర్త లబ్ధి
జానకీజానిచరణాబ్జచంచరీక. ౯౧

వ. కావ్యస్వరూపం బెట్టి దనిన. ౯౨

క. ఋతుగిరివనజలకేళీ
రతిరణపురజలధివిరహరవిశశిగమమం
త్రితనయదూత్యపరిణయనృ
పతిమధువర్ణనలు కృతులఁ బదునెనిమిది యగు. ౯౩

సీసమాలిక. ఒకపద్య మైన ముక్తకము రెండు ద్వికము
త్రికము మూఁటను నయిదింటఁ బంచ
రత్నంబు లెన్నిటి రా గజావళి తొమ్మి
దిట రత్నమాలిక తెఱఁగు ద్వాద
శంబు నామావళి చంద్రకళ పదాఱు
పద్యంబు లొనరింప హృద్యమగును
దగు సప్తవింశతి తారావళికి ముప్ప
దియు రెండు నేబది తెలియ వరుస
ద్వాత్రింశదభిధానతయుఁ బంచదశ చిహ్న
జగుగు నూఱైనను శతక మన్యో
నమ్మపై నెన్నిటి యష్టోత్తరశతక
మన నగు మణియు నుదాహరణము
చతురుత్తరంబును జక్రవాళముఁ జతు
ర్భద్రగుణావళుల్ రంగఘోష

త్యాగఘోషయును భోగావళి జయఘోష
బిరుదావళి యనెడి పేర్పుకృతులు
గలుగు నివియాదిగాఁ గవికల్పితములు
వీని లక్షణలక్ష్యము ల్విశదమతిని
సుకవు లీక్షించి కావ్యముల్ క్షోణి వెలయఁ
జేయుదురు పెక్కురీతుల వాయుతనయ. ౫౪

ఇది కావ్యస్వరూపం బగు నింకఁ గవిస్వరూపంబు వివరించెద. ౫౫

ఖరిణీవృత్తము.

శుచిన్ దక్షున్ శాంతున్ సుజనవినుతున్ సూనృతరతున్
సుచర్యున్ దైవజ్ఞున్ సదయహృదయున్ సూరివరునిం
బ్రచారున్ సద్వంశ్యుం గృతిఁ గుశలునిన్ భాసురతనున్
వచఃప్రౌఢున్ ఛందోవిదుని గవిని సర్వజ్ఞుఁ డన నా. ౫౬

కాచికశిల్పకసార్థులు
వాచకుఁడు వివేకి మార్దవప్రియుఁడును భూ
షాచణుఁ డన నేర్పరు గల
రా చతురత లన్ని గలుగు నతఁడు సుకవి యగా. ౫౭

ధరణిం గవి యగు విప్రుఁడె
వరమతి శుచి యగుచు వేదవచనమె తెల్పుం
బరఁగ నతఁ డొనర్చినకృతి
పరమపవిత్రంబు మొదవుపాలుం బోలెన్. ౫౮

కవిస్వరూపం బిది, నాయకస్వరూపం బెట్టి దనిన— ౫౯

అతులితబలజితదానవ
శత ధీరోదాత్తధీరశాంతులు ధీరో
ద్ధతధీరలలితు లనఁగాఁ
జతుర్విధపు నాయకులకు సంజ్ఞలు దెలియన్. ౬౦

చ. కళలఁ బ్రవీణుఁడై మిగులఁ గావ్యములందుఁ బ్రియంబుగల్గి కో
ర్కులు సకలార్థికోటులకుఁ గూర్చి యొసంగుచు దానశూరుఁడై

పొలిచి సుకీర్తియై వినయభూషణుఁడై మహిమానుభావుఁడై
నిలిచినవాని నాయకుఁ డని ప్రవచియింతురు సత్కవీశ్వరుల్. ౬౧

వ. మఱియుఁ బ్రాసంబులు — సమనామప్రాసంబును, సంయుక్తప్రాసంబును, సంధిగతప్రాసంబును, నుభయప్రాసంబును, ప్రాదిప్రాసంబును, వికల్పప్రాసంబును, బిందుప్రాసంబును, వర్గబిందుప్రాసంబును, ఋప్రాసంబును, త్రికారప్రాసంబును, సమలఘుప్రాసంబును, ప్రాసమైత్రిప్రాసంబును, ననఁ బండ్రెండును - నంత్యప్రాసంబును, దుష్కరప్రాసంబును, ద్వంద్వప్రాసంబును, ద్విప్రాసంబును, చతుష్ప్రాసంబును, ననుప్రాసంబును, నను షడ్విధప్రాసంబులుం గూడఁ బదునెనిమిదివిధంబు లయ్యెఁ దత్క్రమం బెట్టి దనిన వివరించెద. ౬౨

— ప్రాసములు —

క. పదునెనిమిదిప్రాసంబులు
విదితముగా నేర్పరింతు విను లాక్షణికుల్
మొదల నొనర్చిన క్రమమున
విదళితదైతేయకాయ విసరోపాయా. ౬౩

క. ప్రాసము రెండవయక్షర
మై సమవర్ణమున నాలుగంఘ్రుల నిలుపన్
భాసుర మగు నవి స్వరముల
తో సమకూర్చినను జెల్లు ధూమ్రాక్షహరా. ౬౪

సీసమాలిక.
అఱసున్న నెఱసున్న లరసి వేర్వే ఱిడ
జడ్డయు జడ్డయు సమముచేసి
ప్రాస ముంచుట సమప్రాసనామం బగుఁ
బాడు నూరును బ్రోలుఁ బాళ్లు నూళ్లుఁ
బ్రోళ్లును మొగలు మొగళ్లను నివిమొదల్
బహువచనము లైన పట్ల నాది
పలికినప్పుడు తేలఁ బలికిన సంయుత
ప్రాసంబు ద్వివిధమై పరఁగుఁ గృతులఁ

బవసజశవచ మేళ్ళరియింతు నన నిది
సంధిగతప్రాససంజ్ఞఁ దనరు
రలయుతాయుతడకారము రెండు తెఱఁగులై
యుండును నది విన గుండ్లు గొన్ని
పీఁడె వైచెను బగవాండ్రను ననిలసం
భవుఁ డనంగ నుభయప్రాస మగును
క్షోణిపై మకరికాప్రాణముల్ హరియించెఁ
బూనుక లక్ష్మణప్రాణ మెత్తె
హనుమంతుఁ డనుచు నీయనువున నణలు సం
బంధింపఁ బ్రాదియ న్ప్రాస మొసరు
వరుసతో వర్గాదివర్ణముల్ సానునా
సికలయ్యు సంధులఁ జెందినపుడు
శబ్దవికల్పమై జరగుఁ గావున మాంస
భుఙ్నికరవనికి యగ్ని యగుచు
హృన్మోదమునఁ గొల్చెఁ బద్మాక్షు నితఁ డని
వల్గ వికల్పమ న్ప్రాస మయ్యె
బిందువై పొల్లనాఁ జెందు సంధులను గ
నన్ దగుఁ బ్రాసంబు బిందు వగుచు
నఱసున్న గలవక యరయ నిర్బిందువై
తేలినచోటను దెలియ వినుఁడు
దాఁటెఁ గేసరిసుతుఁ డేటిగుంపులతోనిఁ
జాఁపుగా లంఘించి యేపు మీఱి
నన నర్ధబిందువై యమరుప్రాసం బగు
నచ్చులలోనుండి యచ్చమైన
యాఋకారము రేఫతో రహిఁ గూర్చుట
ప్రాథులౌ కవులు ఋప్రాస మంద్రు
ఓ త్రిలోకస్తుత నీటెజ్ఞ యనుసంఖ్య
బలుకుఁ ద్రికారమ న్ప్రాససంజ్ఞ

శ్రీమద్బృహదంబికాయైనమః.

—: కవిజనోజ్జీవని. :—

— సమస్యలు. —

ఉ. శ్రీకరలీలఁ బుష్పమునఁ జెందిన తావియుఁ బోలె దివ్యర
త్నాకలితంబగున్ ద్యుతివిధంబున జాబిలి చల్వరీతిగా
నాకపిలాశ్రుతీశ్వరుని యంగమున న్వసియించి సర్వవి
ద్యాకృతి యై చెలంగు బృహదంబను గొల్తు నభీష్టసిద్ధికిన్.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబు చేసి,

క. విజయరఘునాథభూపతి
నుజుఁ డఖిలక్షోణిపాలనుతుఁ డనుచుఁ గవి
వ్రజ మనఁగను మను కవితా
రజనిసుధాకృతిని రాయరఘునాథపతిన్.

గీ. వెంకటేశనృపేంద్రుఁ డుద్దండవిభవశాలి
మమ్ముఁ గొలిచియుఁ గఠినసమస్య లొసఁగ
నొప్పుకొని మేము పద్యముల్ సెప్పినంత
నందఱును విని కృతి కిది యర్హ మనిన.

గీ. కవిజనోజ్జీవని యటంచుఁ గావ్య మొకటి
దుర్ఘటసమస్యలకు నెల్లఁ ద్రోవదెలియఁ
గవిజనంబులకును నుపకారముగను
జేతు దయచేతఁ బృహదంబ చిత్తగింపు.

—: సమస్యలు, తత్పూరణములు :—

(1) "కలుషగిరిభేదశంబ శ్రీబృహదంబా"

ఇది యతురవంచనసమస్య- పూరణము.

క. వకుళవననిత్యవాసిని
సకలాభీష్టముల నిచ్చు చక్కనితల్లీ

కవిజనోజ్జీవని—సమస్యలు.

ప్రకటితముసేయు మీరాకృతి
స్పృకలుమగిరిభేదశంబ శ్రీబృహదంబా.

ఈక్రిందివి శబ్దచిత్రసమస్యలు.

(2) "క్రకచము జలధరముఁబోలెఁ గడు నింపెసఁగెన్."

. మకరాంక కేళికోద్రే
కకరత్వం బొంచి చూడఁగాఁ జెలికిఁ జక
చ్చకితమదిని చయముగు వ
క్రకచము జలధరముఁబోలెఁ గడు నింపెసఁగెన్.

(3) "కావేరే శిరముపైని గట్టఁగవలయున్."

. నీవంటి రూపవంతున
కీవేళను జీటిసేఁగయే కాకను జెం
గావి మొకలైనపాగలు
కావే కేశిరముపైని గట్టఁగవలయున్.

కా=కాదు, వేరే (ఱె) శిరము- అని పదవిభాగము.

వేఱుపూరణము.

. స్త్రీవశ్యమునకు సిద్ధం
డవేను నొసంగె దాని నెఱుఁగుకు వే కా
యావనితామణివలచుట
కావేరే శిరముపైని గట్టఁగవలయున్.

వలచుటకు- ఆవేరే, అల్లవేరే- అని పదవిభాగము.

(4) "వాతెఱ లే కొక్క వనిత వర్షం బుండెన్."

. సీతాంగన రొక్కతయే
వాటికి నెరలేక రొక్క వర్షంబుండెన్
ఆతెఱఁగున మఱి యేతటి
వాతెఱలే కొక్క వనిత వర్షంబుండెన్.

వాటికిన్ + ఎర ; వాతెఱ=మోవి.

(5) "వావిలి లోఁ ద్రోయఁ గ్రోఁతివలెనే యుండెన్."

క. ఓవిద్వన్మణి నను సు
గ్రీవునియన్నకును బేరెత్తింగింపుము కా
పేవిత మనిమొకు మధ్యము
వావిలిలోఁ ద్రోయఁ గ్రోఁతివలెనే యుండెన్.

వావిలి యనుపదమున- మధ్యమాక్షరమును, ద్రోయఁగ్- వాలి యని యయ్యెను.

—: వివిధసమస్యలు :—

(6) "పాగా గొంతుకడ శిరముపైనిం గలదే."

క. బాగుగఁ దంబుర మీటుచు
రాగంబుల వినికిసేయు రమణికిఁ దలఁపన్
ధాగరి ధగారి ధగరిగ
పాగా గొంతుకడ శిరముపైనిం గలదే.

పాగా=పంచమగాంధారస్వరములు, గొంతుకడ=కంఠమందే కలుగు నని కాని పాగా యనఁగఁ దలపాగ కాదు.

(7) "కంబాలకుఁ జనులు గిరులకైవడి వెలసెన్."

క. శంబరవిరోధిమూర్తుఁడౌ
యంబుజసంభవునిసృష్టి యౌవనగతి దే
హంబునకు మించుమను జో
కం బాలకుఁ జనులు గిరులకైవడి వెలసెన్.

జోకన్ + బాలకు, అని పదవిభాగము.

(8) "పడుచన్నను బెండ్లిసేయువారును గలరే."

క. కడు వేడుకగా నుండెను
పడు చన్నను బెండ్లిసేయునవ్వను జగతిం
దడ లేక పండ్లుఁ జన్నులుఁ
బడుచన్నను బెండ్లిసేయువారును గలరే.

(9) "ముక్కున నలమానవుండు భూరి యొసంగెన్."

క. కర్కసమా పదియవమా
లక్కట యనుమండఁ దరుణి యాత్మజు గడెలోఁ
జక్కఁగఁ గనఁగాఁ గని యొక
ముక్కున నలమానవుండు భూరి యొసంగెన్.

"కనెనొక ముక్కెన" అనియుండవచ్చు ననితోఁచెడిని (ముక్కె=తిరుకుటవంటిది.) ముక్కుటు మూల్గుటు- భూరి=పుత్రోత్సవసందర్భమున సువర్ణాదిదానము.

(10) "వంకాయా పెసర కాయె వడ్లాజోన్నల్"

క. వంకాయ లమ్ముదానివి
జెంకను బెట్టెసి సరకుఁ జేకొనెఁ జోదుం
డింకేమి చెప్ప మాకుఁ
వంకా యాపె సర కాయె, వడ్లాజోన్నల్.

ఉత్తరప్రత్యుత్తరవిషయ సమస్య - వంకాయ, పెసర కాయ, వడ్లు, అజోన్నల్ వంకాయలమ్ముదాని సరకుగానాయెను, విషమపరిహారము.

(11) "నీవేచేసితివి గాక నేచేసితివే."

క. ఏవేళఁ దప్పువెట్టెద
వోవనితా దేవపూజ కుంచక మునుపే
కావలసిన భక్ష్యంబులు
నీవేచేసి తిని కాక నే చేసితివే.

నీవేచేసి=నీవేపాకము చేసి, తిని=దేవతార్థైవేద్యముకుఁ బూర్వమే భక్షించి. కాక నేచేసితివే=పూజాపర్వముగాఁ జేసితివిగదా:—అని, వక్రముగా- నీవే చేసితివి, నేచేసితివి అని క్రియలం బ్రయోగించినందులకు విషమపరిహారము.

(12) "భంగి నీళ్లను ద్రాగినఁ బ్రజ్ఞ చెడదు"

గీ. భంగినీళ్లను ద్రాగినఁ బ్రజ్ఞ చెడక
పోవ దెటువంటి వారికి భూమిలోన
లలన యేమందుఁ జిత్ర మాకలశమునికి
భంగి నీళ్లను ద్రాగినఁ బ్రజ్ఞ చెడదు.

భంగము=అల, భంగములుగలది భంగి=సముద్రము. భంగి=గంజాయి, కలశముని=అగస్త్యుఁడు- భంగినీళ్లు=సముద్రోదకము.

(13) "చండాళులఁ జేరు తమ్మి సరి యనఁ దగునే"

క. అండజగామిని శ్రీముఖ
మండలమునకు ద్విజరాజు మాత్రమె కా యు
ట్లుండఁగఁ దద్వైరము గొని
చండాళులఁ జేరు తమ్మి సరియనఁ దగునే.

చండాళులన్=మాతంగజాతిని, చేరు=ఆశ్రయించిన, తమ్మి=పద్మినీజాతిస్త్రీ. చండ+అళులన్=కోపముగల తుమ్మెదలను, చేరు, తమ్మి=పద్మము. చండాలసంపర్కముగల పద్మినీజాతిస్త్రీని స్వచ్ఛమైన దనవచ్చునా. చండములగు తుమ్మెదలతోఁగూడిన పద్మము-అండజగామిని ముఖమునకు సరివచ్చునా.

(14) "పోఁగులు చెవులకడ లేక భుజమున వెలసెన్"

క. పోఁగులు కావలె నంచని
యోగతిఁ దండ్రికడఁ జెప్ప నీయమి విప్ర
త్యాగతి బాఁపనపిల్లకుఁ
బోఁగులు చెవులకడ లేక భుజమున వెలసెన్.

పోఁగులు=కర్ణాభరణములు. పోఁగులు=నూలిప్రోఁగులు- యజ్ఞోపవీతములు. ప్రోఁగులు చెవులకడ లేవు భుజమున నున్నవి యని విషయము- నూలిప్రోఁగులు, అనఁగా జన్నిదములు భుజముపై నున్నవని విషమపరిహారము.

(15) "తరుణి నీకంట సుందరదాసు గుంట"

సీ. పుష్పిణివి నీవు కావేటి ముట్టరాకు
ఇరుసనె తానమును జేయు నింపుగాను
నాఁడె బహుయత్నమునఁ ద్రవ్వినాఁడు గాదె
తరుణి నీ కంట సుందరదాసు గుంట.

నీకంటన్, నీకంటిలోను- ఇది విషయము. నీవు, అంటన్=నీవుస్పృశించుటకు తగినదైన సుందరదాసు గుంట- సుందరదాసు త్రవ్వించినకోలను, కలదుగదా యని పరిహారము.

(16) "పల్లములో రాతు రాతుపైఁ బల్లంబుల్"

క. పెల్లుగ మీటిరి యశ్వా
ల్గొల్లున రాతులును వానిలో నొకటి పడి

త్రుళ్ళఁగఁ బడె నా యగడితఁ
బల్లములో రాతు రాతుపైఁ బల్లముల్.

పల్లము=లోఁతు, పల్లము=గుఱ్ఱముపై జీని.

(17) "కాశీతల మొక్క గ్రుక్కగాఁ గొనె లోకన్"

క. వేసవిదినముల నెండలు
గాసిన గాశిముదు జెంది కావడిలోనన్
మోసినజలం బమృతఘుటి
కాశీతల మొక్క గ్రుక్కగాఁ గొనె లోకన్.

కాశీతలము- వారణాసిప్రదేశమును లోఁగొనె నని విషమము. అమృతఘుటికా
తలము=అమృతఘుటికవలెఁ జల్లనైన యని పరిహారము.

(18) "మారు జగడాన నారదమహాని బలిసె"

ఆ. దైత్యనాశకు జగడాన దప్పి యణఁగె
తూలిపోరునఁ గొంచెము తృష్ణ యణఁగెఁ
గదనమున వారికిని మిన్నగాన నాకు
మారుజగడాన నారదమహాని బలిసె.

మారు=మన్మథయుద్ధమునఁ గలహోశయుఁడు స్థూలించెననుట విషమము. అనుమారు=
అనుమారస్వామియొక్క యుద్ధములో నని పరిహారము.

(19) "కుంపటిలో నక్క కుక్కకూనల నీనెన్"

క. తెంపరి యగు శుని కూనల
దింపఁగ గంపు కిడఁ జాలు దేఱిన ముల్గన్
సొంపుగన దివ్వె నిడఁ బటిఁ
గుంపటిలో నక్క కుక్క కూనల నీనెన్.

ఈమాటకు సిద్ధముగానున్న (శుని)= కుక్క- మూలుగుచుండఁగా దానిం జూచు
నక్కై (అక్క-=)త్వరపడిపోవని, (పటిన్=) గుడ్డను, కుంపటిలోపల, దుక్క-న్=
పెట్టఁగా=దీపము వెలిఁగించుటకై కుంపటిలో గుడ్డపేలికను పెట్టఁగానే- దీపము వెలిఁగిం
చుటకు ముందే- కుక్క- కూనలను బెట్టినది.

(20) "చేఁపచన్నులలోఁ బాలు చెంబెఁ డుండె"

ఆ. కోరుముండిన యావును గొల్ల నాఁగు
పళ్లపాలని చెప్పిన బ్రమసియుండి

పచ్చికయుఁ మేసి తవుడును బాగుగఁ దినఁ
జేఁప చన్నులలోఁ బాలు చెంబెఁడుండె.

చేఁపచన్నులు= మత్స్యస్తనములు= విరోధము. చేఁపన్= పాలుచేఁపఁగా, చన్నులన్=చనుకట్లలో- పాలు చెంబెఁడు గలవు- పరిహారము.

(21) "కమలాననచంటిమీఁదఁ గాఁకర మొలచెన్"

క. రమణుండు దూరికిఁ బోయెను
రమణీ యనఁ జరుల సరము రాచినతోడన్
భ్రమఁజెందె ననఁగఁ బులకలు
కమలాననచంటిమీఁదఁ గాఁకర మొలచెన్.

కాఁకర= కాకరపాఁదు. కాఁక + అఱన్= విరహతాప మణఁగునట్లు.

(22) "వావిరికడఁ ద్రోచి తెలిసి వారికిఁ బలికెన్"

క. శైవాత్మకాస్య మెవరే
యీవని నీతకసి యనుచుఁ గృష్ణునిచెల్లెల్
భావముగ నడుగ నదియున్
వావిరికడఁ ద్రోసి తెలిసి వారికిఁ బలికెన్.

వావిరి కడన్ ద్రోసి,= అనర్థము. వావిరిన్= వావిరియనుశబ్దములోని, కడన్= చివరియక్షరమును, ద్రోసి=తీసివైచిన, "వావి"అగును. దానిం దెలిసి పలికె ననిభావము.

(23) "ఖానుఁడు వేంచేసి రాఁగఁ గంటివె చెలియా"

క. ఆనాఁడు యవనకన్యక
మానము చేకొన్నవాఁడు మాన్యుఁడు త్రిజగ
త్త్రాణుఁడు ధీరుఁడు నిర్జిత
ఖానుఁడు వేంచేసి రాఁగఁ గంటివె చెలియా.

నిర్జితఖానుఁడు= తురుష్కుని జయించిన రంగనాయకుఁడు. రంగేశుఁడు తురుష్కుని జయించి తురకవాచ్చారును గాంధర్వమున వరించెనని పురాణప్రసిద్ధము.

(24) "మణి కరఁగును గానచంద్రమసులను దక్కన్"

క. మణి కరఁగు గీతిచే విధు
ఘృణిచే లోకమున రసికుఁ డింతిచనుమొనల్
పుణుకుటయె చాలుఁ జొక్కి ర
మణి కరఁగును గానచంద్రమసులను దక్కన్.

గానమున రాల్కరఁగును, చంద్రమునిచేఁ జంద్రకాంతపుఱాలు కరఁగును, గానమును జంద్రముఁడును లేకుండఁగనే పరమునిచే రమణి కరఁగును.

(25) " కంబలి తిని పెరుఁగుపట్టి కాఁపుం గంటిన్. "

క. సంబళమును గొనఁగా గ్రా
మంబున కంపితిని యుంకు మణిసుములే వి
త్తం బొసఁగ లేమి నాఁకటి
కంబలి తిని పెరుఁగుపట్టి కాఁపుం గంటిన్.

కంబలి=కంబళము. ఆఁకటికి + అంబలి: సంబళము-జీతము. మణిశుములు=ఉద్యోగులు. అధికారులు. ఋణికము.

(26) " బోటికి నెందైన వస్త్రముంతురె చెలియా. "

క. పూఁటకుఁ బూఁటకు మేలా
బోటికి మేలైనవస్త్ర మొసఁగఁగవచ్చున్
హాటకమయ మగు నచ్చో
బోటికి నెందైన వస్త్ర ముంతురె చెలియా.

బోటికి వస్త్రముంతురే-ఇదివిపరీతము. ఆ + చెంబు + ఓటికిన్ = ఆచెంబు ఓటిఁ గల ద్వారమునకు, అనిపరిహారము. ఓటిచెంబునకు మాటింతురుగాని గుడ్డలికి పెట్టరుగదా!

(27) " ఉత్తరమున సూర్యబింబ ముదయం బయ్యెన్. "

క. మత్తాళిచికుర నాథుని
కత్తఱిఁ దములంపునుపు లంపిచ్చుచు నా
చిత్తేశుఁ డనెడుపలుకున
కుత్తరమున సూర్యబింబ ముదయం బయ్యెన్.

ఉత్తరము=తర్వాత. ఉత్తరము చెప్పిన పిమ్మట-

(28) " ఈఁగయుఁ బులి సమముగానె యేర్పడి యుండెన్. "

క. ఈఁగుంటకడను నీళ్ళను
ద్రాగుటకు న్రాఁగఁ బొంచి దారంబిడి వే
వేగఁ దుపాకిని నెత్తఁగ
నీఁగయుఁ బులి సమముగాని యేర్పడి యుండెన్.

ఈఁగయుఁ బులియు సమముగా నుండుట విపరీతము. ఈఁగ=తుపాకి మొగలాట్టమున గుఱితెలియుటకై యుండునంత (ఉండ). ఈఁగయుఁ బులియు సమముగానె యున్నవి యనఁగా లక్ష్యము సరిగానుండె ననుట—